



Truth of News PRGI Reg No: APTEL/26/A4781

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 16 | మంగళవారం 25 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


- జిల్లా మహిళా ఆస్పత్రిలో పేలిన వెంటిలేటర్
- ముగ్గురు నవజాత శిశువుల సజీవదహనం..
పలువురికి గాయాలు

# మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం



**ముంబై -సూర్య వాస్తవం**

మహారాష్ట్రలోని అమరావతి జిల్లా మహిళా ఆస్పత్రిలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆస్పత్రి మూడో అంతస్తులోని నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో సోమవారం తెల్లవారుజామున వెంటిలేటర్ పేలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది చిన్నారులు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం ... జిల్లా మహిళా ఆస్పత్రిలో సోమవారం తెల్లవారుజామున నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటిలేటర్‌కు సంబంధించిన సాంకేతిక లోపం లేదా షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం

- మిగతా 2లో..

- నాగేంద్ర రాజీనామాను డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

# బీజేపీ అవినీతినాయకులతో నిండి ఉంది'



**బెంగళూరు -సూర్య వాస్తవం**

బెంగళూరు: మంత్రి బి. నాగేంద్ర రాజీనామా కోరుతూ విధానసౌధ బయట బీజేపీ తన నిరసనను తీవ్రతరం చేసిన వెంటనే, అవినీతిలో రాష్ట్ర ప్రభుత్వం కాకుండా బీజేపీయే పాలుపంచుకుందని ఆరోపిస్తూ కర్ణాటక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిస్పందనగా నిరసన చేపట్టారు. వాల్మీకి కార్పొరేషన్‌లో జరిగినట్లు ఆరోపించబడిన రూ.187 కోట్ల కుంభకోణం నేపథ్యంలో మంత్రి బి. నాగేంద్ర రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోకతో సహా బీజేపీ కార్యకర్తలు విధానసౌధను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా నిరసన తెలిపారు. నిరసన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు కర్ణాటకకు చెందిన ప్రముఖ బీజేపీ, జేడీఎస్ నాయకుల ముసుగులు ధరించారు. కాంగ్రెస్ జిల్లా (బెంగళూరు పశ్చిమ) ఉపాధ్యక్షుడు కుశాల్ అభయ గౌడ ఏఎన్ఐతో

- మిగతా 2లో..



# అధ్వానంగా ప్రభుత్వ పాఠశాలలు

- కనీస మౌలిక వసతులు లేకపోవడంపై ఆందోళన
- ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యం?
- కేంద్ర, రాష్ట్రాల విద్యా శాఖ మంత్రులకు
- సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ
- ప్రభుత్వ పాఠశాలలను యుద్ధప్రాతిపదికన
- అభివృద్ధి చేయాలని డిమాండ్

2

# సెప్టెంబర్ 5న యువత భారీ ప్రదర్శన

- ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ
- సీజేపీ జాతీయ వర్కింగ్ కమిటీ పిలుపు
- పాల్గొననున్న మృతి చెందిన నీట్ విద్యార్థుల కుటుంబాలు, పోలీసు దౌర్జన్య బాధితులు
- దేశ యువతకు జులై 25న ఇచ్చిన హామీల అమలులో కేంద్రం విఫలంపై ఆగ్రహం

2

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ..

- ప్రపంచ మార్కెట్లే లక్ష్యం: సీఎం చంద్రబాబు
- దేశీయ పాప్‌కార్న్ విత్తనాలను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, సీఎం
- ఫుడ్ ప్రాసెసింగ్‌తో వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు
- ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీలను గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చేందుకు భారీ ప్రణాళిక
- నదుల అనుసంధానంతో నీటి భద్రత సాధిస్తామన్న చంద్రబాబు



**అమరావతి -సూర్య వాస్తవం**

వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా విలువ జోడించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియతో ఉత్పత్తుల విలువ పెరిగి, రైతులకు ప్రయోజనం కలగడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లా ముసునూరు వద్ద ఏర్పాటు చేసిన 'గార్మే పాప్ కార్నికా' నాన్-జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "రైతులపై ఉన్న ప్రేమతో ఉపరాష్ట్రపతి ఏలూరు జిల్లాకు వచ్చి జన్యుమార్పిడి చేయని మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించారు. గార్మే పాప్ కార్న్ సంస్థ మన దేశీయ నేలపైనే రైతులతో కలిసి నాన్-జీఎంఓ విత్తనాలను ఉత్పత్తి చేయడం అభినందనీయం. నూజివీడు గడ్డపై పండిన ఈ పాప్‌కార్న్ దేశవిదేశాలకు ఎగుమతి కావడం గర్వకారణం" అని అన్నారు.

17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, దేశీయ పాప్‌కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉండటంపై గార్మే సంస్థను ఆయన ప్రశంసించారు. ఇప్పటివరకు పాప్‌కార్న్ కోసం బ్రెజిల్ వంటి దేశాలపై ఆధారపడ్డామని, ఇకపై ఆ సంపద మన దేశంలోనే ఉంటుందని తెలిపారు.

**గ్లోబల్ బ్రాండ్లుగా మన ఉత్పత్తులు**

"ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్రాండ్లుగా మారాలి. రైల్వే స్టేషన్లలోనూ వీటి కౌంటర్లు ఏర్పాటు చేసేలా

- మిగతా 2లో..



కాంగ్రెస్‌లో 15 మంది ఎస్సీ-ఎస్టీ ఎమ్మెల్యేలు ఉండటమే

# ప్రతిపక్షాల అసూయకు కారణం

- మంత్రులపై ఎన్ని కేసులు ఉన్నాయో వాళ్లే చెప్పనివ్వండి.
- అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే శక్తి ప్రతిపక్ష పార్టీలకు లేదు.
- ఇప్పటివరకు ఏ మంత్రులపై, ఎంత మంది కేంద్ర మంత్రులపై కేసులు ఉన్నాయో వారే మాకు చెప్పాలి.
- ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్

**బెంగళూరు-సూర్య వాస్తవం**

అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే బలం ప్రతిపక్ష పార్టీలకు లేకపోవడంతోనే వారు సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అన్నారు. బెంగళూరులో మాట్లాడుతూ, మంత్రి నాగేంద్ర రాజీనామా కోరుతూ రేపు విధానసౌధలో ప్రతిపక్ష పార్టీలు ధర్నాకు

- మిగతా 2లో..

# కేంద్రానిది ముమ్మాటికీ వివక్షే

- అమెరికా పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం తెలంగాణ ప్రజల్ని అవమానించడమే
- గుజరాత్ సీఎంకు ఎలా అనుమతి ఇచ్చారు?
- ప్రధాని మోడీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం
- ఈ చర్యను పార్లమెంటులో ప్రస్తావిస్తాం
- కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



**హైదరాబాద్ -సూర్య వాస్తవం**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతి ఇచ్చి, తెలంగాణ సీఎంకు ఎందుకు నిరాకరించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. యూకే పర్యటనకు అనుమతి ఇచ్చి, అమెరికా పర్యటనను అడ్డుకోవడం వెనుక కేంద్రం ఉద్దేశమేంటని ప్రశ్నించారు. తన పర్యటనను అడ్డుకున్నంత మాత్రాన తెలంగాణ అభివృద్ధి లక్ష్యాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. విద్య, క్రీడల్లో పెట్టుబడుల కోసమే తాను

- మిగతా 2లో..



# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..

- సీఎం విజయ్ ప్రకటన

**చెన్నై-సూర్య వాస్తవం**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పిస్తూ తమిళనాడు సీఎం విజయ్ ప్రకటన చేశారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన మహిళలంతా ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చునని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలోని మహిళలకు మూడు ఉచిత సిలెండర్లను పంపిణీ చేయనున్నామన్నారు. అలాగే పరందూర్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

# బీజేపీ అవినీతినాయకులతో నిండి ఉంది'

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ, "బీజేపీ అవినీతితో, అవినీతి నాయకులతో నిండిపోయింది. మీరు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చూస్తే, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు ముఖ్యమంత్రులను చూడవచ్చు. అయినప్పటికీ, వారికి పదవులు ఇచ్చి రాష్ట్రాలను పాలిస్తున్నారు. అయినా, ఆ వ్యక్తులను ప్రశ్నించకుండా, కర్ణాటకలోని బీజేపీ ఎమ్మెల్యేలు మా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. నాగేంద్ర ఇప్పటికే రాజీనామా చేశారు. కానీ, ఆయనపై ఉన్న ఆరోపణలు నిజం కాదని తెలిసిన తర్వాత, ఆయనకు మళ్లీ పదవి ఇచ్చారు." ఈ బీజేపీ నాయకుల కంటే పెద్ద దొంగలు మనకు కనిపించరు. ఈ 'విరాళాల పెట్టె' దొంగలు నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణల గురించి గానీ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి గానీ మాట్లాడటం లేదు. దానికి బదులుగా, వారు మా ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. నిజానికి, వారే అవినీతికి పితామహులు. బ్లడ్ బ్యాంక్ నుండి కోవిడ్ సంబంధిత అవకతవకల వరకు, కర్ణాటకలోని ప్రతి కుంభకోణంలో వారి పేర్లే ఉన్నాయి... అలాంట ప్పుడు మాపై ఆరోపణలు చేయడానికి వారికి ఏ నైతిక హక్కు ఉంది? అని ఆయన ప్రశ్నించారు.

# మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చోటు చేసుకోవడంతో వార్డులో ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో అక్కడే విధుల్లో ఉన్న వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. వార్డులో చిక్కుకున్న శిశువులను బయటకు తరలించారు. అప్పటికే ముగ్గురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. రక్షించిన నవజాత శిశువుల్లో ఆరుగురిని మెరుగైన చికిత్స కోసం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆ యూనిట్‌లో 39 మంది నవజాత శిశువులు చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

# సెప్టెంబర్ 5న యువత భారీ ప్రదర్శన

**- ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ**

**- సీజేపీ జాతీయ వర్కింగ్ కమిటీ పిలుపు**

**- పాల్గొననున్న మృతి చెందిన నీట్ విద్యార్థుల కుటుంబాలు, పోలీసు దౌర్జన్య బాధితులు**

**- దేశ యువతకు జులై 25న ఇచ్చిన హామీల అమలులో కేంద్రం విఫలంపై ఆగ్రహం**

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

దేశ యువతకు జులై 25న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సెప్టెంబర్ 5న న్యూఢిల్లీలో శాంతియుత నిరసనకు పిలుపునిచ్చింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు ర్యాలీ నిర్వహిం చనున్నట్టు సీజేపీ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రకటించింది. మృతి చెందిన నీట్ విద్యార్థుల కుటుంబాలు, పోలీసుల దౌర్జన్యానికి గురైన బాధితు లు ఈ ర్యాలీకి నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు సోమవారం సీజేపీ ఓ ప్రకటన విడుదల చేసింది. యువతకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చేసిన హామీల అమలుపై సమీక్షించేందుకు సీజేపీ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ-ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. హామీల అమలుకు బదులుగా ప్రభుత్వం కాలయా పన చేస్తోందని, కీలకాంశాలపై స్పష్టత ఇవ్వకుండా తప్పించుకుంటోందని కమిటీ విమర్శించింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన హామీ ఇవ్వలేదని పేర్కొంది. సీజేపీకి ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని తెలిపింది.

**బలహీనతగా భావించొద్దు**

తమ సహనాన్ని ప్రభుత్వం బలహీనతగా భావించరాదని సీజేపీ హెచ్చరించింది. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేసిం ది. సెప్టెంబర్ 5న ఇండియా గేట్ వద్దకు దేశవ్యా ప్తంగా యువత, విద్యార్థులు, యువజన సంఘా లు, విద్యార్థి సంఘాలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సీజేపీ పిలుపునిచ్చింది. ఈ ర్యాలీలో తమ పిల్లలను కోల్పోయిన కుటుంబాలు ముం దుం టాయని, పోలీసు దౌర్జన్య బాధితులు వారితో కలిసి నడుస్తారని సీజేపీ తెలిపింది. వారి వెనుక దేశ యు వతరం ఒక్కటే డిమాండ్‌తో ముందుకు సాగుతుం దని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది.

### కాంగ్రెస్‌లో 15 మంది ఎస్సీ-ఎస్టీ ఎమ్మెల్యేలు ఉండటమే

# ప్రతిపక్షాల అసూయకు కారణం

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధమవుతున్నాయన్న మీడియా ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, "ఇక్కడ దేశ చట్టం ఉంది" అని అన్నారు.చట్ట పరిధిలో నిరసన తెలిపే హక్కు ఉంది. ఈరోజు వారు గూండాయిజానికి పాల్పడుతున్నారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీలు ధర్నాకు కూర్చోవడంలో తప్పు లేదు. కానీ వారు నోటీసు ఇచ్చి చర్చలు జరపాలి. మంత్రులు ఎందుకు రాజీనామా చేయాలనే దానిపై చర్చించే ఓపిక ప్రతిపక్ష పార్టీలకు లేదు," అని ఆయన అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే శక్తి ప్రతిపక్ష పార్టీలకు లేదు. ఇప్పటివరకు ఏ మంత్రులపై, ఎంత మంది కేంద్ర మంత్రులపై కేసులు ఉన్నాయో వారే చెప్పాలి. అలాగే, దేశంలోని ఏ మంత్రులు, ముఖ్యమంత్రులపై ఎన్ని కేసులు ఉన్నాయో మీడియా పత్రాలతో సహా వారిని ప్రశ్నించాలి.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆహ్వాన పత్రిక

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక గుత్తి శాఖ ఆధ్వర్యంలో 04.09.26 నుండి 14.09.2026 వరకు జరిగే శ్రీ కృష్ణ జన్మాష్టమి వే డుకలకు ఆహ్వాన పత్రికను సోమవారం గుత్తి మండల జనసేన పార్టీ అధ్యక్షు డు చిన్న వెంకటేష్ కి,గుత్తి టౌన్ జన సేన పార్టీ అధ్యక్షులు పాటిల్ సురేష్ కి,గుత్తి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఏఎంసి డైరెక్టర్ మిద్దె ఓబులేష్‌కి అందజేశారు.



# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ..

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటాం. కొండపల్లి కొయ్యబొమ్మల వంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరాలి. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను పారిశ్రామికవేత్తలుగా చూస్తున్నాయి. పసుపు, మిరప, ఆక్వా ఉత్పత్తులకు విలువ జోడించి ఎగుమతి చేయడమే మా లక్ష్యం" అని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10 శాతం ఉత్పత్తులు మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయని, ఈ శాతాన్ని పెంచడం ద్వారా అధిక సంపదను ఆర్జించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, ముఖ్యంగా యువత ఈ రంగంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జల భద్రతే కీలకం**

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి వివరిస్తూ.. "రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా మార్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో సీమను అభివృద్ధి చేస్తాం. రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నీరందిస్తామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడామని గుర్తుచేశారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత భవిష్యత్తు మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి తెలిపారు. "గోదావరి-కృష్ణా, తుంగభద్ర, పెన్నా-కావేరీ నదుల అనుసంధానంతో 4 రాష్ట్రాల్లో నీటి సమస్యలు తీరతాయి. గంగ, మహానది, గోదావరి నదులను కూడా కలిపితే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. నీటి భద్రత సాధిస్తే దేశాభివృద్ధి అన్‌స్టాపబుల్" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ప్రభుత్వ పాఠశాలలు

**- కనీస మౌలిక వసతులు లేకపోవడంపై ఆందోళన**

**- ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యం?**

**- కేంద్ర, రాష్ట్రాల విద్యా శాఖ మంత్రులకు**

**- సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే లేఖ**

**- ప్రభుత్వ పాఠశాలలను యుద్ధప్రాతిపదికన**

**- అభివృద్ధి చేయాలని డిమాండ్**

న్యూఢిల్లీ -సూర్య వాస్తవం

ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 ఏండ్లు గడుస్తున్నా, నేటికీ అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యం? అని ఆయన పేర్కొన్నారు. ప్రజా విద్యను ప్రాధాన్యతగా తీసుకొని పాఠశాలలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ పాఠశాలల దుస్థితిపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో పాటు అన్ని రాష్ట్రాల విద్యా శాఖ మంత్రులకు అభిజీత్ దీప్కే లేఖ రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, మరుగుదొడ్లు, సరైన తరగతి గదులు, కనీసం కూర్చోవడానికి బెంచీలు కూడా అందుబాటులో లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రభుత్వ పాఠశాలల దృశ్యాలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేయాల్సినవని తెలిపారు. దేశ భవిష్యత్తుగా భావించే చిన్నారులు ఇలాంటి పరిస్థితుల్లో చదువుకోవాల్సి రావడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అత్యవసర ప్రాధాన్యతగా తీసుకుని యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. అయితే సమస్యలను పరిష్కరించే ముందు, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ బహిరంగ పర్చాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేండ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడ్డాయని అభిజీత్ దీప్కే ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నింటికి మరమ్మతులు లేదా పూర్తి పునర్నిర్మాణం అవసరం ఉందో వివరించాలని ఆ లేఖలో కోరారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు మంజూరయ్యాయి? వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి? ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయో వెల్లడించాలని కోరారు. అలాగే ఐదేండ్లలో ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ని నిధులు కేటాయించారు? అందులో వాస్తవంగా ఎంత ఖర్చు చేశారో కూడా తెలపాలని అన్నారు.ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంకా ఎన్ని అదనపు ప్రభుత్వ పాఠశాలలు అవసరం అవుతాయో కూడా చెప్పాలని కోరారు. బోధనతో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఎలాంటి బోధనేతర పనులు, బాధ్యతలు అప్పగించారో కూడా చెప్పాలని కేంద్రాన్ని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, క్రీడా మైదానాలు, అవసరమైన క్రీడా పరికరాలు అందుబాటులో ఉన్నాయో కూడా వివరించాలని లేఖలో స్పష్టం చేశారు. అయితే ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదనీ, ఏ ఒక్క ప్రభుత్వాన్ని విమర్శించడానికీ ఉద్దేశించినది కాదనీ, ఇది విద్యార్థుల భవిష్యత్తు గురించి రాసిన లేఖని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

# కేంద్రానిది ముమ్మాటికీ వివక్షే

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా పర్యటనకు వెళ్లాలని భావించాననీ, పర్యటనకు ముందు భారత విదేశాంగ శాఖకు పూర్తి సమాచారం అందించామన్నారు. విదేశీ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొని సోమవారం తెల్లవారుజామున సీఎం ఏ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకులు తన పర్యటన నిలుపుదలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బీజేపీ నేతలు గుజరాత్‌కు గులాంలుగా మారతారో, తెలంగాణ ప్రజల పక్షాన ఉంటారో తేల్చుకోవాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. తన పర్యటనను అర్ధంతరంగా నిలిపివేయడం అక్షరాలా తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజానీకాన్ని అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కారణాలతో అనుమతి ఇవ్వలేదని ఏకవాక్యం ద్వారా తన పర్యటనను నిలుపుదల చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. డిసెంబర్‌లో రాష్ట్రంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 ప్రచారం కోసమే తాను విదేశీ పర్యటనలకు వెళ్తున్నట్టు కేంద్రానికి స్పష్టంగా రాతపూర్వకంగా తెలిపామంటూ సదరు లేఖను మీడియా ఎదుట ప్రదర్శించారు. ఆగస్టు 17 నుంచి 28 వరకు అమెరికా, కెనడా పర్యటనకు 'వైబ్రెంట్ గుజరాత్' పేరుతో ఆ రాష్ట్ర సీఎంకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ చర్యల్ని చూస్తే భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా బీజేపీలో చేరినట్టు కనిపిస్తుందని ఆక్షేపించారు. ఇవే విషయాలను తాను విదేశాల్లో ఉండగా ప్రస్తావిస్తే దేశం పరువు తీస్తున్నారనీ, దేశద్రోహి అని బీజేపీ నాయకులు వ్యాఖ్యానిస్తారనే తాను సంయమనంతో స్వరాష్ట్రానికి వచ్చి మాట్లాడుతున్నానని వివరణ ఇచ్చారు. కేంద్రం తన పర్యటనను మాత్రమే అడ్డుకోగలిగిందనీ, తన లక్ష్యాన్ని ఆపలేరని స్పష్టంచేశారు. రాష్ట్రాభివృద్ధి తెలంగాణ బీజేపీ ఎంపీలకు అవసరం లేదా...వారు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా అని ప్రశ్నించారు. రాజకీయ కారణాలతో తన అమెరికా పర్యటనను తిరస్కరిస్తున్నామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొన్నదనీ, ఆ రాజకీయ కారణాలు ఏమిటో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఇంగ్లాండ్ లో చదువుకుని దేశానికి దార్శనికులుగా మారారనీ, అలాంటి ఉన్నత చదువులు, క్రీడల్ని తెలంగాణలోని ఆర్థికంగా వెనకబడిన వారికోసం తేవాలని తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రధాని ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప, భారత ప్రధానిగా వ్యవహరించడం లేదని ఆక్షేపించారు. ఈ అంశాన్ని తమపార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఎంపీలు కచ్చితంగా పార్లమెంటులో ప్రస్తావిస్తారని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ను డిసెంబర్ 8,9 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. విదేశాల్లో తాము పాల్గొనే అన్ని అధికారిక కార్యక్రమాలు భారత రాయబార కార్యాలయం పర్యవేక్షణలోనే జరుగుతాయన్నారు. రాజకీయ పార్టీల మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉండొచ్చనీ, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలని అన్నారు. కేంద్రం వైఖరి దీనికి పూర్తి భిన్నంగా ఉందని విమర్శించారు.

**కొండా సురేఖపై క్రమశిక్షణా సంఘందే తుది నిర్ణయం**

మంత్రి కొండా సురేఖ కుమార్తె సీఎం ఏ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు పార్టీ క్రమశిక్షణా సంఘం పరిధిలో ఉన్నాయనీ, దానిపై వారే తుది నిర్ణయం తీసుకుంటారని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సీఎం సమాధానం చెప్పారు. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమనీ, దాన్ని నాయకులు, ప్రభుత్వంలో ఉన్నవారి నుంచి కార్యకర్తల వరకు అందరూ పాటించాలని చెప్పారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో ఆయుర్వేద వైద్యశాల చికిత్స

**పామిడి - సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని రెవెన్యూ శాఖ కార్యాలయం ఆవరణంలో సోమవారం పామిడి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాఖ అధికారి కేఎస్ రామకుమార్ ఆధ్వర్యంలో చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖ కార్యాలయంలోని తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో పాల్గొన్న వస్తున్న ప్రజలకు చికిత్స నిమిత్తం అందు బాటులో ఉండకు ఆయుర్వేదశాల అందుబాటులో ఉంటుందన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో, మంగళ బుధ గురు వారాల్లో స్థానిక పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుర్వేద వైద్యశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి మధ్యాహ్నం



3:00 నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు చికిత్స నిర్వహించబడును అని ఆయన తెలిపారు. ఆయుర్వేద శాఖలో ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, యోగ ఇవంనిటినీ కలిపి ఆయుష్ శాఖ అంటారన్నారు. వీటిలో ప్రభుత్వ వైద్యాధికారి, కాంపౌండర్, అటెండర్ ఉంటారని పేర్కొన్నారు. గ్రీవెన్స్ లో పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ వైద్యాధికారి కేఎస్ రామ్ కుమార్‌కు ప్రజలకు సేవలు అందించడంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని తన కార్యాలయంలో చికిత్సలు అందించడంలోనే గాక ప్రజల వద్దకు వచ్చి వీధిలోని నిర్వహణలో భాగంగా సేవలు అందించడం ఆయనకున్న సేవా దృక్పథంను కొనియాలకు అభినందనలు తెలిపారు

# సంపాదకీయం

## భయపెడుతున్న విద్యా సంక్షోభం




**భా**రత్‌లో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో యువత డిగ్రీ పట్టాలతో కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు. అయితే ఆ చేతికి అందుతున్న సర్టిఫికెట్‌లు మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు లభించడం లేదని తేలింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక, టెక్నికల్ సలహాలను అందించే అత్యున్నత థింక్ ట్యాంక్ నీతి ఆయోగ్ విడుదల చేసిన తాజా నివేదిక దేశంలోని విద్యారంగంలో ఉన్న ఒక భయానక సత్యాన్ని, విద్యా సంక్షోభాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది. నీతి ఆయోగ్ ప్రచురించిన రీఇమేజింగ్ స్కిల్లింగ్ ఫర్ వికసిత్ భారత్ ఏ2047 అనే పత్రం భారత్‌లో విద్యావిధానానికి, ఉద్యోగ మార్కెట్ డిమాండ్లకు మధ్య ఉన్న అగాధాన్ని బయటపెట్టింది. ఆర్థిక సర్వే 2024-25 గణాంకాలను ఉటంకిస్తూ ఈ నివేదిక వెల్లడించిన అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, భారత్‌లో కేవలం 8.25 శాతం మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే తాము అభ్యసించిన చదువులకు, అర్హతలకు తగిన ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. అంటే మిగిలిన 91.75 శాతం మంది గ్రాడ్యుయేట్‌లు తాము చదివిన చదువుకు ఎటువంటి సంబంధం లేని పనుల్లో లేదా తక్కువ వేతనాల ఉద్యోగాల్లో కాలం వెళ్లదీస్తున్నారు. లేదా అసలు ఉద్యోగమే లేకుండా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇది కేవలం నిరుద్యోగ సమస్య మాత్రమే కాదు, విద్యార్థుల చదువులకు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలనకు మధ్య ఏర్పడిన లోతైన అగాధం. ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడింది, లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్న ఎందుకు ఏర్పడింది? లక్షలాది మంది యువత జీవితాలు డిగ్రీలు ఉన్నా ఎందుకు నిరర్థకంగా మారుతున్నాయో నివేదిక చెప్పింది. ఈ నివేదికలోని అంశాలు సంచలనం సృష్టిస్తున్నాయి. యువత తమ అమూల్యమైన సమయాన్ని, తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ఖర్చు చేసి డిగ్రీలు పొందుతున్నప్పటికీ, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన కనీస నైపుణ్యాలు వారిలో ఉండం లేదనే వాస్తవాన్ని ఈ నివేదిక నిరూపించింది. ఇది కేవలం ఒక విధానపరమైన పత్రం కాదు. భారత్‌లోని విద్యావ్యవస్థ మూలాలను ప్రశ్నించే ఒక తీవ్రమైన హెచ్చరిక మన విద్యా సంస్కరణలు తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే దేశ ఆర్థిక పురోగతి దెబ్బతినే ప్రమాదం ఉంది. భారత్‌లో ఉన్నత విద్య కోసం విపరీతంగా ఖర్చు చేసిన, సంవత్సరాల తరబడి శ్రమించి పట్టాలు పొందుతున్న యువత సంఖ్య నానాటికీ పెరుగుతోంది. కానీ, ఈ డిగ్రీల వల్ల వారికి మంచి కెరీర్ లభించడం లేదు. భారత్‌లో ఉన్నత, టెక్నికల్ విద్యావ్యవస్థలో విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలకు, శ్రామిక మార్కెట్ ఆశించే నైపుణ్యాలకు మధ్య ఉన్న పెద్ద లోపం స్పష్టంగా కనిపిస్తోందని నీతి ఆయోగ్ గుర్తించింది. అనేక విద్యాసంస్థల్లో ఇప్పటికే కాలం చెల్లిన సిలబస్ బోధిస్తున్నారు. పరిశ్రమల అవసరాలు వేగంగా మారుతున్నప్పటికీ, ఆ మార్పులకు అనుగుణంగా సిలబస్ మారడం లేదు. దీని వల్ల విద్యార్థులు సాధించే డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్లు వారి నైపుణ్యాలను ప్రతిబింబించలేకపోతున్నాయి. వారికి ఉపాధి కల్పించలేకపోతున్నాయి. ప్రస్తుత విద్యావ్యవస్థ కేవలం మార్కులు, పరీక్షల ఫలితాల ఆధారంగానే విజయాన్ని అంచనా వేస్తోంది. నిజమైన ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం లేదు. డిగ్రీ పూర్తి చేసిన ఒక యువకుడు లేదా యువతి సమాంలోకి అడుగుపెట్టినప్పుడు , తాము సాధించిన చదువు మార్కెట్ అవసరాలకు ఎంతమాత్రం సరిపోవడం లేదని గ్రహిస్తున్నారు. ఈ పరిస్థితి గ్రాడ్యుయేట్లో నిరాశను పెంచుతోంది. భారత్‌లో సాధారణ సంప్రదాయ డిగ్రీల వైపు విద్యార్థులు విపరీతంగా ఆసక్తి చూపడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలోని గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. దే?శంలో అండర్ గ్యాడ్యుయేట్ కోర్సుల్లో చేసిన మొత్తం విద్యార్థుల సంఖ్య 3.4 కోట్లు. ఇందులో కేవలం బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లోనే ఏకంగా 1.13 కోట్ల మంది చేరారు. ఇక బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులను కలిపి చూస్తే 2 కోట్లకు దాటిపోతుందీ సంఖ్య. భారత్‌లో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఒక భారీ ఫ్యాక్టరీలా మారింది. ఇది ఏటా లక్షలాది మంది గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తోంది. కానీ వారిలో ఎంతమంది ఉద్యోగానికి సిద్ధంగా ఉన్నారనే ప్రశ్న వచ్చినప్పుడు సమాధానం దొరకడం లేదు. దీనికి జనరిక్ డిగ్రీ వ్యవస్థే కారణం. ఈ సంప్రదాయ కోర్సులు విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని పరీక్షిస్తాయే తప్ప వారిలో విశ్లేషణాత్మక ఆలోచనను, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచవు. ఈ కారణంగానే చాలా కంపెనీలు డిగ్రీలు ఉన్నప్పటికీ కొత్త గ్రాడ్యుయేట్‌లకు మళ్లీ మొదటి నుంచి శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. కనీసం ఈమెయిల్ రాయడం, ఎక్సెల్ షీట్ల తయారీ, టైపింగ్, లాంటి ప్రాథమిక నైపుణ్యాలు కూడా సంప్రదాయ బీఏ, బీఎస్సీ, కోర్సుల్లో నేర్పించడం లేదు. ఇది యువకులకు శాపంగా మారుతోంది. కార్పొరేట్ రంగానికి, ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు సంప్రదాయ చదువుల ద్వారా లభించపోవడంతో , దేశంలోని కోట్లాది మంది యువతకు ప్రభుత్వం ఉద్యోగాలే ఏకైక ఆశ్రయంగా మారుతున్నాయి. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు సాధించాలంటే కావాల్సిన నైపుణ్యాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వ కొలువుల వైపు పరుగులు పెడుతున్నారు. నీటి ఆయోగ్ తన నివేదికలో కేవలం సిలబస్‌లోని లోపాలను మాత్రమే కాకుండా కళాశాలల నిర్వహణలోని అనేక ఇతర లోపాలను కూడా ఎండగట్టింది. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థల్లో కరికులం దాటి విద్యార్థులకు లభించాల్సిన కనీస ఉపాధి మద్దతు కొరవడిందని పేర్కొంది. విద్యాసంస్థల్లోని విద్యార్థులు కనీసం ప్రొఫెషనల్ రెజ్యూమ్ ఎలా రాయాలి, మాక్ ఇంటర్వ్యూలు ఎలా నిర్వహించాలి, ఉద్యోగాల కోసం ఎలా శోధించాలనే విషయాలపై ఎటువంటి అవగాహన ఉండటం లేదు. దీని వల్ల విద్యార్థులు నేరుగా జాబ్ మార్కెట్‌లోకి వచ్చినప్పుడు ప్రతిభ ప్రదర్శించలేకపోతున్నారుఅధ్యాపకులు సరికొత్త టెక్నాలజీ, సబ్జెక్ట్ బోధిస్తున్నప్పటికీ వారికి పరిశ్రమల అవసరాలపై కనీస అవగాహన ఉండటం లేదు. తగిన మౌలిక సదుపాయాలు, ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితమవుతున్నారు. ఈ లోపాలు దేశంలో ఒక విషవలయాన్ని సృష్టిస్తున్నాయి. పరిశ్రమల యాజమాన్యాలు అనుభవం ఉన్న అభ్యర్థును కోరుకుంటాయి. కానీ కొత్త పట్టాలు పొందిన గ్రాడ్యుయేట్‌లకు ఎలాంటి ప్రాక్టికల్ అనుభవం ఉండటం లేదు. కళాశాలలు పరిశ్రమలతో అనుసంధానం కాక పోవడం వల్ల విద్యార్థులకు ఆ అనుభవాన్ని కల్పించలేకపోతున్నాయి.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పిలుపు

- యువత కాంగ్రెస్‌లోకి రావాలి, రాష్ట్ర భవిష్యత్తును కాపాడండి
- బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి
- రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి
- కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంకల్పాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయండి
- టిడిపి ది రెడ్ బుక్', వైసీపీ ది డిజిటల్ బుక్ అయితే మాది (కాంగ్రెస్ పార్టీది) 'పీపుల్స్ బుక్'
- కూటమిలో ఉన్న పార్టీలు( టిడిపి, బిజెపి, జనసేన) , వైసీపీలు మోడీ గారికి జపం చేస్తున్నాయి
- నంద్యాల డీసీసీ అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామిని ఘనంగా సన్మానించిన జిల్లా నాయకులు, డోన్ కాంగ్రెస్ కమిటీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ మెంబర్, కర్నూల్ జిల్లా ఇంచార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్
- నంద్యాల డీసీసీ అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామిపిలుపు



**డోన్ - సూర్య వాస్తవం :** డోన్ పార్టీ కార్యాలయములో జిల్లా స్థాయి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశము నంద్యాల డీసీసీ అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి అధ్యక్ష్యతన జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ మెంబర్,ఢ కర్నూల్ జిల్లా ఇంచార్జి జె. లక్ష్మి నరసింహ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.టిడిపి ది రెడ్ బుక్',అని,వైసీపీ ది డిజిటల్ బుక్ అని ప్రజలను, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అయితే మాది (కాంగ్రెస్ పార్టీది) పీపుల్స్ బుక్' ప్రజా బుక్ అని,ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ 'పీపుల్స్ బుక్' ను ఏర్పాటు చేసిందని, కూటమి నాయకులు చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని, పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజ ాస్వామ్యంలో ఓటు ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధమని అన్నారు.

రైతుల సమస్యలు, నిరుద్యోగం, నీట్ పేపర్ లీక్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాల తీరుపై విమర్శలు చేశారు. రాష్ట్రంలో కరువు కోరలు అలముకు



న్నాయి, అందుకు రైతులను ఆదుకోవడానికి తక్షణ సహాయంక్రింద ఎకరాకు 50 వేలు అందించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వైసీపీ, కూటమి నేతల వ్యవ హారశైలిపై మండిపడ్డారు. ప్రజా సమస్యలపై వైసీపీ అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం, అసెంబ్లీకి వెళ్లకపోవడాన్ని ప్రశ్నించారు. ఇలాంటి పార్టీలకు ప్రజలు ఓట్లు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో బనగానపల్లె ఇన్‌చార్జి బాలు యాదవ్, ఆళ్లగడ్డ ఇన్‌చార్జి భరగోడ్ల హుస్సేన్ బాష, నందికొట్కూరు ఇన్‌చార్జి తేనే నాగరాజు, నంద్యాల టౌన్ అధ్యక్షులు మస్తాన్ వలి, పాణ్యం అర్బన్ ఇన్‌చార్జి రజాక్ వలి, డీసీసీ ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్, ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, కార్యదర్శి ఆర్. గోపినాథ్ రావు, బేతంచెర్ల, ప్యాపీలి, డోన్ మండల అధ్యక్షులు ధోని రామాంజనేయులు, శనిగాల మహీంద్ర నాయుడు,పఠాన్ మహమ్మద్ హుస్సేన్, స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మాజిద్ మౌలానా, కాంగ్రెస్ మహిళా నేతలు న్యాయవాది భారతి, లక్ష్మీదేవి, నాయకులు గిడ్డయ్య, నాగన్న,ఎస్ ఎమ్ వెంకటేశ్వర్లు, బాలు, సురేష్, రాజ్ కుమార్, సూరి,అప్పన్న, ఇంతియాజ్, మస్తాన్ బాష, ఎమ్. రామకృష్ణ, మల్లికార్జున,సికిందర్ శివరాముడు ,కూమర్, రామాంజినేయులు, మద్దిలేటి, షాషా వలి,మాషుమ్, జలీల్, సెక్షవలి, మధు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి!

- విద్యా వ్యవస్థకు పెద్దపీట వేసిన నారా లోకేష్...
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషితో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు
--ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపు



**రాయదుర్గం- సూర్య వాస్తవం :** విద్యారంగంలో విప్లవా త్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు విశేష కృషి చేస్తున్న యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నారా లోకేష్ పర్యటనకు సంబంధించి పార్టీ తరఫున భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాయదుర్గం పట్టణంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి యువనేతకు ఘన స్వాగతం పలుకుతారన్నారు. లోకేష్ నాయకత్వానికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన రాయదుర్గం ప్రాంత అభివృద్ధికి చంద్రబాబుతో పాటు లోకేష్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 2014--19 మధ్య చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టీడీపీ ప్రభుత్వం రాయదుర్గం నియోజకవర్గానికి అభివృద్ధిని పరిచయం చేసిందన్నారు. ఐదేళ్ల తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ అభివృద్ధిని మరింత వేగంగా కొనసాగిస్తోందన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.

లోకేష్ జాతీయ రాజకీయాల్లో అత్యంత ప్రతిభావంతమైన యువ నాయకుడిగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. రాయదుర్గంలో లోకేష్ పర్యటనను పార్టీ బలాన్ని, బలగాన్ని చాటుకునే సువర్ణావకాశంగా తాము భావిస్తున్నామన్నారు. సాధారణంగా అధికారంలో ఉన్న నాయకుల పర్యటనలకు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుందని, అయితే లోకేష్ పర్యటనకు అన్ని ఏర్పాట్లను పార్టీ తరఫున చేస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారాన్ని, యంత్రాంగాన్ని ఎక్కడా వాడుకోలేదన్నారు. కనేకల్లు క్రాస్ లో జరిగే కార్యక్రమంలో సుజలాన్ సంస్థ ఏర్పాటు చేయబోయే 300 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్‌కు ఆయన శంకుస్థాపన వేస్తారన్నారు. అనంతరం నల్లంపల్లి సమీపంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో దాదాపు మూడు గంటల పాటు ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ఈ సమీక్షలో పార్టీ నాయకులు, కార్యకర్తల తమ అభిప్రాయాలను, స్థానిక పరిస్థితులను నేరుగా లోకేష్ బాబుకు వివరించే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా రాయదుర్గం నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలపై ఆయనకు మరింత స్పష్టత వస్తుందన్నారు.

**రాయదుర్గం విద్యారంగంపై లోకేష్ మార్క్**

విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కాలవ తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు అధికంగా ఆధారపడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చెప్పారు. గత డీఎస్సీ ద్వారా అనంతపురంజిల్లా పరిధిలో 748 మంది ఉపాధ్యాయులను నియమించగా, అందులో రాయదుర్గం నియోజకవర్గానికి 246 మందిని కేటాయించారన్నారు. అదేవిధంగా 21 పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 424 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించనుండగా, అందులో రాయదుర్గం నియోజకవర్గానికే 178 మంది వస్తారన్నారు. 'మనబడి--మన భవిష్యత్తు' కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 372 పాఠశాలలను ఎంపిక చేయగా, రాయదుర్గం నియోజకవర్గంలోనే 94 ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.360 కోట్లతో 588 అభివృద్ధి పనులు చేపడుతుండగా, రాయదుర్గం నియోజకవర్గంలో రూ.92 కోట్లతో 120 పనులు చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల పెంపు ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు నారా లోకేష్‌కు ప్రత్యేకమైన ప్రేమ, అభిమానం ఉన్నాయన్నారు. అందుకే ఈ ప్రాంతానికి విద్య, అభివృద్ధి రంగాల్లో ఇంత ప్రాధాన్యత లభిస్తోందన్నారు. నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేసేందుకు ఎన్. డి. ఏ. కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాయదుర్గం గడ్డపై బలాన్ని చాటాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. లోకేష్ బాబు రాయదుర్గం నియోజకవర్గం పర్యటన వివరాలను ఆయన తెలియజేశారు.

**లోకేష్ బాబు పర్యటన వివరాలు.**

ఉదయం ఎనిమిదిన్నర గంటలకు బళ్లారి సమీపంలోని జిందాల్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతారు. అక్కడ నుండి నేరుగా రాయదుర్గం బయలుదేరి వస్తారు. మార్గమధ్యలో సుజలాన్ కంపెనీ ఏర్పాటుచేసిన బ్లేడ్ స్థాక్ యార్డ్ ను సందర్శిస్తారు. అక్కడ ఐదు నిమిషాల కార్యక్రమం ముగిశాక ఉదయం 10:45 గంటలకు రాయదుర్గం పట్టణ శివారులోని చంద్రబాబు నాయుడు పార్క్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి ఉదయం 11:50 గంటలకు కనేకల్లు క్రాస్ చేరుకుని, సుజలాన్ కంపెనీ ఏర్పాటు చేయబోయే పవన విద్యుత్తు ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నల్లంపల్లి వద్ద ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశ స్థలికి చేరుకొని మూడు గంటల పాటు నాయకులు, కార్యకర్తలతో ఆయన ముచ్చటిస్తారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలాకులు గుర్రప్ప , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి

### - డాక్టర్ పేన్నబడి శారద



**పామిడి – సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలికల సమస్యలపై డాక్టర్ పెన్నబడి శారద అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా బాలికలు చిన్నవయసులోనే ఎదుర్కొంటున్న సమస్యలపై వివరంగా వివరించారు. ముఖ్యంగా రక్తహీనత, శారీరక వ్యాయామం, సమతూల్య ఆహారం,నెలసరి సమస్యలు వ్యక్తిగత పరిశుభ్రత మానసికఆరోగ్యం, టీకాలు,మంచి చెడుపై అవగాహన తెలియజేయడం జరిగింది.ప్రతిరోజు పాలు గుడ్లు, ఆకుకూరలతో పాటు ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలు పాలకూర బెల్లం శనగలు తీసుకోవాలని తగినంత నీరు రోజుకు రెండు నుంచి మూడు లీటర్లు తాగాలని,ఐరన్ పోలి క్యాపిషన్ మాత్రలు వైద్యుల సూచన మేరకు తీసుకోవాలని,రోజుకు కనీసం మూడు నిమిషాల నుంచి 30 నిమిషాలు నడక లేదా యోగ ఆటల్లో పాల్గొనాలని, సానిటరీ ప్యాడ్స్ లేదా శుభ్రమైన కాటన్ క్లాత్ ఉపయోగించాలని, జననేంద్రియాలను శుభ్రంగా ఉంచుకోవాలి నెలసరి సమయంలో కూడా సాధారణ పనులు చదువు తేలికపాటి వ్యాయామం చేయవచ్చు అని బాలికలకు అవగాహన సదస్సు కల్పించడం జరిగింది, పాఠశాల ఆధ్వర్యంలో డాక్టర్ పెన్నబడి శారదకి శాలువా కప్పి పూలమాలతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రామకుమార్,యోగా ట్రైనర్ సంధ్య,టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలు లింగ వివక్షత నివారణపై అవగాహన



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి మున్సిపాలిటీలోని గాంధీచౌక్ సమీపంలో ఉన్నటువంటి ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో డైరెక్టర్ బి నిజాముద్దీన్,ప్రిన్సిపల్ మనీష్ ఆధ్వ ర్యంలో బాల్య వివాహాల నివారణ, బాలికల రక్షణ మరియు బాలల హ క్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ రెవెన్యూ డివిజన్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జక్క సత్యనారాయణ హాజరై విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు,బాలికల విద్య ప్రాముఖ్యత, బాలల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు పురుషు లు సమాన మేనని భ్రూణ హత్యలు దారుణమని, మహిళా సాధికారతకు లింగ వివక్షత బాల్యవివాహాలు అడ్డంకులని గృహహింస నిర్బంధ చ ట్టం,ఫోక్సో చట్టం.ఎంటిపి చట్టం, టెలి మానస్ 14416 మానసిక ఆరో గ్యం,నిర్బంధ బాలిక విద్యా హక్కు చట్టంపై విద్యార్థులకు బాల్య వివా హాలను అరికడదాం బాలికల భవి ష్యత్తును కాపాడదాం అనే సందేశా న్ని అందించారు.ప్రిన్సిపాల్ మనీష్ మాట్లాడుతూ బాలికలకు విద్య,ఆరోగ్యం, భద్రత, సమాన అ వకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే బాలలపై ఎలాంటి వేధింపులు, ప్ర మాదాలు లేదా బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని విద్యార్థుల కు జక్క సత్యనారాయణ సూచిం చారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది ఈ అవ గాహన కార్యక్రమంలో పాల్గొని బా ల్య వివాహాల నిర్మూలనకు తమవం తు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ నస్రిన్,క్యాంపస్ ఇంచార్జ్ ఖాజాబీ,అ ధ్యాపక బృందం రషీదా, రవితేజ, వైష్ణవి, రేష్మ, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు 'చేయూత'...!

### - ఈ నెల 30న ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ
### - 'చేయూత' కార్యక్రమానికి మోంచో ఫెర్రర్‌ను ఆహ్వానించిన నిర్వాహకులు

**అనంతపురం టౌన్ – సూర్య వాస్తవం :** రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30న అనంతపురంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల ప్రాంగణంలో 'చేయూత' ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ప్రముఖ సామాజిక సేవా సంస్థ ఆర్డిటి ప్రతినిధి మోంచో ఫెర్రర్‌ను నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మోంచో ఫెర్రర్ రోటరీ ఇంటర్నేషనల్ సామాజిక సేవలను అభినందించారు. అవసరమైన వారికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో డిస్కవర్ అనిల్ కుమార్, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్‌కు చెందిన సుధీర్ తదితరులు పాల్గొన్నారు. కృత్రిమ చేతుల అవసరం ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# 27న ఒంగోలులో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సమావేశం...!

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల పోటీపై కీలక చర్చ
- బూత్ స్థాయి కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా

**ఒంగోలు – సూర్య వాస్తవం :** ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సమావేశం ఈనెల 27న ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా తెలిపారు.

**స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక చర్చ**

సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ సెల్ అధ్యక్షులు జి.వి.వి.ఎస్. కమలాకర్, రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ వినయ్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతారని సైదా తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ సెల్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ విభాగాల కార్యవర్గాల ఏర్పాటుపై వారు దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థుల పోటీ, జిల్లాలో



నెలకొన్న వివిధ సమస్యలపై సమావేశంలో చర్చించి నిర్ణ యాలు తీసుకో నున్నట్లు తెలిపారు. అక్టోబర్ 31 నాటికి బూత్ స్థాయి కమిటీల ఏర్పాటును పూర్తి చేయా లన్న సీడబ్ల్యూసీ నిర్ణయంపై కూడా చర్చించనున్నట్లు చెప్పారు.

**రైతులు, నిర్వాసితుల సమస్యలపై తీర్మానాలు**

రాహుల్ గాంధీ చేపట్టిన 'ఛాత్రోంకి కుంజ్' కార్యక్రమానికి మద్దతుగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించనున్నట్లు తెలిపారు. అయోధ్య రామాలయంలో చందా చోరీ ఆరోపణలపై గ్రామస్థాయి వరకు ప్రచారం నిర్వహించడంతో పాటు జిల్లాలోని తాగునీరు, సాగునీటి సమస్యలు, పెరుగు తున్న ధరలు, పొగాకు ధరల పతనం తదితర రైతుల సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించాలని సమావేశంలో తీర్మానం చేయను న్నట్లు సైదా తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమాలకు రూట్‌మ్యాప్ రూపొందించనున్నట్లు చెప్పారు.

**నాయకులందరూ హాజరు కావాలి**

సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా కోరారు.

# రైతులకు తక్షణ సాగునీరు అందించాలి: వై. విశ్వేశ్వర్ రెడ్డి...!

- హెచ్ఎల్‌సీ, జీబీసీ, హంద్రీనీవా ద్వారా నీరు విడుదల చేయాలిని డిమాండ్.
- పంటలు ఎండిపోయిన తర్వాత నీరిచ్చినా ప్రయోజనం ఉండదని వ్యాఖ్య
- నీటి విడుదలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం: :** వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో సాగు చేసిన పంటలను కాపాడుకు నేందుకు ఉరవకొండ నియోజక వర్గ రైతులు సాగునీటి కోసం ఆందోళన చెందు తున్నారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. హెచ్ఎల్‌సీ, జీబీసీ, హంద్రీనీవా కాలువల ద్వారా ఆయకట్టు ప్రాంతాలకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని కోరారు. సమస్యను పరిశీలించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఓ. ఆనంద్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.అనంతరం మీడియాతో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు నెల దాటుతున్నా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, సాగు, తాగునీరు, రైతుల పరిస్థితి, వలసలపై ప్రజాప్రతినిధులు రైతులతో సమావేశాలు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఇంతటి సంక్షోభం నెలకొన్నప్పుడు చర్చించేందుకు కూడా ప్రజాప్రతినిధులకు సమయం లేదా అని ప్రశ్నించారు. హెచ్ఎల్‌సీలో గతంలో ఇంతకంటే తక్కువ నీటి లభ్యత ఉన్నప్పటికీ ఆరుతడి పంటలకు నీరు అందించిన సందర్భాలు ఉన్నాయని కొంతమంది ఇంజినీర్లు, రైతులతో చర్చించినప్పుడు తెలిసిందన్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలకు నీరు ఇవ్వబోమని అధికారులు చెబుతున్నారని, ఈ నిర్ణయం ఏ స్థాయిలో తీసుకున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తాగునీటికి మాత్రమే నీరు విడుదల చేస్తామని అధికారులు చెబుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రైతు సంఘాల నాయకులతో సమా వేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నారా? లేక ఏకపక్షంగా నిర్ణయించారా? అని విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. రైతుల ప్రయో జనాలను దృష్టిలో పెట్టుకుని



నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నీటి విడుదలపై స్పష్టమైన షెడ్యూల్**

హెచ్ఎల్‌సీ ద్వారా తుంగభద్ర జలాలను ఉరవకొండ నియో జకవర్గ ఆయకట్టుకు తగినంతగా విడుదల చేయడంతో పాటు హంద్రీనీవా ద్వారా కూడా సాగునీరు అందించాలని కోరారు. ఏ కాలువకు ఎంత నీరు, ఎప్పుడు విడుదల చేస్తారనే అంశంపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.కాలువల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ ఆయకట్టు చివరి ప్రాంతాలకు నీరు చేరకపోవడానికి గల కారణాలను అధికారులు పరిశీలించి, నీటి పంపిణీలో ఉన్న లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు.

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

ఇప్పటికే సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అత్యవసర ప్రాతిపదికన నీటి విడుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని విశ్వేశ్వరరెడ్డి కోరారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ సాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా నీటి లభ్యత, విడుదల, వినియోగంపై రోజువారీ వివరాలను పారదర్శకంగా రైతులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

**పంట నష్టానికి పరిహారం ఇవ్వాలి**

నీటి కొరత కారణంగా పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పంట నష్టపరిహారం, ప్రత్యామ్నాయ సహాయం అందించాలని కోరారు.

ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ఉరవకొండ నియోజకవర్గానికి ప్రత్యేక సాగునీటి ప్రణాళిక అమలు చేయాలని విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. రైతు పంటను కాపాడేందుకు ఇప్పుడే నీరు ఇవ్వాలి. పంట ఎండిపోయిన తర్వాత నీరు ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం ఉండదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న అశోక్ మంజునాథరెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున కలెక్టరేట్ కి తరలివచ్చారు.

# సెట్టూరు విద్యార్థి మృతి.. రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి...!

- గాయపడిన విద్యార్థికి రూ.25 లక్షలు అందించాలి: పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్

**అనంతపురం – సూర్య వాస్తవం :** సెట్టూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ప్రమాదవశాత్తు గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం, గాయపడిన విద్యార్థికి రూ.25 లక్షల పరిహారం అందించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు, ఏఐఎఫ్డిఎస్, యుఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ సంఘాల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా తీవ్ర కరువు పరిస్థితులను ఎదు ర్కొంటున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుకోవడానికి ఇళ్లకు దూరంగా హాస్టళ్లలో ఉండాల్సిన పరిస్థితి ఉంద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో




విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. హాస్టల్‌లో మరుగుదొడ్లకు నీటి సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు వాటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, దీంతో బయటకు వెళ్లిన సమయంలో గోడ కూలి ఒక విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థి గాయపడటం బాధాకరమన్నారు. ఘటనకు బాధ్యులైన హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను రూ.3,000కు పెంచాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం సిద్దు, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేష్, ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌తో పాటు శంకర్, ఉదయ్, మహేంద్ర, తరుణ్, భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ఆర్జేడీ కదిరి ఎందుకు వస్తున్నట్లు..?

- రహస్య విచారణల పేరుతో భారీగా వసూళ్ళు, విలువైన కానుకలు, పట్టు చీరలు సమర్పయామి
- హిందూపురం సీడీపీఓపై విచారణకు నేడు కదిరికి రానున్న కర్నూలు ఆర్జేడీ

**పుట్టపర్తి – సూర్య వాస్తవం :** ఐసీడీఎస్ కర్నూలు ఇంచార్జ్ ఆర్జేడీ తీరు తరచూ వివాదాస్పదమవుతోంది. విచారణల పేరుతో ప్రాజెక్ట్ డైరెక్టర్లకు తెలియకుండా ఆమె నేరుగా ప్రాజెక్ట్ లకు వెళ్ళడం దుమారం రేపుతోంది. మొన్న అనంతపురం జిల్లా బత్తలపల్లి సీడీపీఓపై అక్కడి పీడీకి తెలియకుండా విచారణ చేసిన ఆర్జేడీ.. ఇప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం సీడీపీఓ సుధా వరలక్ష్మిపై విచారణ కోసం మంగళవారం కదిరికి వస్తుండడం అనేక విమర్శలకు ఆస్కారమిస్తోంది. కదిరి పడమర ప్రాజెక్ట్ సీడీపీఓ గా వరలక్ష్మి పని చేసిన కాలంలో సుమారు అరకోటి వరకు అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిధులే సుమారు రూ.30 లక్షలు ఇతరుల ఖాతాల్లో అక్రమంగా జమ చేసి, స్వాహా చేసినట్లు ఆధారాలతో సహా రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఇక మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్పు చేస్తూ..అక్కడ పని చేసే మినీ వర్కర్లకూ ఉద్యోగోన్నతి కల్పించనున్నట్లు ప్రభుత్వం ఆదేశించింది. నివేదికలు తయారు చేసి పంపాలని ఆదేశించడంతో మినీ వర్కర్ల నుంచి రూ.50 వేలు మొదలుకొని రూ.3 లక్షల వరకు బలవంతంగా వసూలు చేసినట్లు అప్పట్లో ఆరోపణలు వెళ్ళాయి. ఆ తరువాత రిటైర్డ్ అయిన వర్కర్ల స్థానంలో ఆయాలకు ఉద్యోగోన్నతి కల్పించాల్సి ఉంది. అటువంటి వారి నుంచి కూడా లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్లు బాధిత వర్కర్లు, యూనియన్ నేతలు ఫిర్యాదులు పంపారు. వీటితో పాటు నాయకులు కూడా ఆమెపై ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదులు పంపారు. ఈ నేపథ్యంలో సదరు సీడీపీఓ సుధా వరలక్ష్మికి ఉన్నతాధికారులు ఛార్జ్ మెమోలు జారీ చేశారు. ఇప్పుడు వాటిపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ అధికారిగా కర్నూలు ఇంచార్జ్ ఆర్జేడీని నియమించారు.

**కదిరిలోనే విచారణ ఎందుకు..?**

కదిరి పడమర సీడీపీఓగా ఆ తరువాత ఓ.డీ.చెరువు ప్రాజెక్ట్ సీడీపీఓగా సుధా వరలక్ష్మి వచ్చారు. ఇక్కడ పనిచేసిన కాలంలోనూ ఆమె అంగన్వాడీలకు కోడిగుడ్లు, ఇతర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు, రవాణాదారులు, అంగన్వాడీ వర్కర్లు, వారి. భర్తలు, కుటుంబ సభ్యుల ఖాతాలకు లక్షలకు లక్షలు దారి మళ్లించి.. దిగమింగినట్లు ఆధారాలతో సహా రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదులు వెళ్ళాయి. వీటిపై విచారణకు కర్నూలు ఆర్జేడీ మంగళవారం కదిరి రానున్నట్లు సమాచారం. అయితే ఆమె ఇక్కడికి వస్తుండడమే అనేక అనుమానాలకు తావిస్తోంది.

**పీడీకి గానీ పిటీషనర్లకు సమాచారం లేకుండా ఎందుకు వస్తున్నట్లు?**

హిందూపురం సీడీపీఓగా పనిచేస్తున్న సుధా వరలక్ష్మి గతంలో కదిరి పడమర, ఓ.డీ.చెరువు ప్రాజెక్టుల్లో పని చేసిన కాలంలో వచ్చిన అవినీతి, అక్రమాలపై విచారణ ఓ.డీ.చెరువు ప్రాజెక్ట్ లో చేయాలి. అందుకు విరుద్ధంగా కదిరిలో రహస్యంగా విచారణకు వస్తుండడం, సీడీపీఓపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన అమడగూరు, ఓ.డీ.చెరువు జెడ్పీటీసీ సభ్యులు దామోదర్ రెడ్డి, కవితకు గానీ, ఓ.డీ.చెరువు మండలానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డికి గానీ పిటీషనర్లకు గానీ కనీస సమాచారం లేకుండా, తెలపకుండా విచారణకు వస్తుండడం పై వారు రగిలిపోతున్నారు. కనీసం శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీకి కూడా విచారణ గురించి తెలియకపోవడం ఆ శాఖలోని గందరగోళ పరిస్థితులకు అద్దం పడుతోంది. రహస్య విచారణ చేసి.. అవినీతి పరురాలిని కాపాడేందుకు జరుగుతున్న ప్రయత్నాలు, కర్నూలు ఆర్జేడీ వ్యవహార శైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి వారు సిద్ధమవుతున్నారు.

# గత ఐదేళ్లలో మీరేం చేశారో చెప్పండి

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్...!
- కమలానగర్‌లో 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమం
- నగరాభివృద్ధిపై వ్యాపారుల హర్షం
- త్వరలో రూ.160 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం :దగ్గుపాటి



**అనంతపురం ప్రతినిధి – సూర్య వాస్తవం :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.కమలానగర్‌లో నిర్వహించిన 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. డీసీఎంఎస్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కమలానగర్‌లోని డీసీఎంఎస్ కొట్టాల వద్ద ప్రజలు, వ్యాపారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండేళ్లలో నగరం అభివృద్ధి చెందుతోందని పలువురు వ్యాపారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రెండేళ్లలో రూ.1,296 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల కోసం రూ.250 కోట్లతో పనులు చేపట్టామని, మరో రూ.160 కోట్లతో త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. నియోజకవర్గంలో 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం' కార్యక్రమం 85 శాతం పూర్తయిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీల అమలుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. తొలి ఐదు సంతకాలలో భాగంగా పింఛన్లు పెంచామని, గతంలో పింఛను పెంపునకు ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క సంతకంతోనే పింఛన్లు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. 'తల్లికి వందనం' పథకంపై కూడా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పి వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం రికార్డు స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్న మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. అలాగే గతంలో మూసివేసిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి ప్రజలకు రూ.5కే భోజనం అందిస్తున్నామని వివరించారు.

# 374 మంది బాధితులకు న్యాయం జరిగేది ఎప్పుడు...?

- మాజీ కౌన్సిలర్ వెంకట ప్రసాద్...!
- అధికారులకు పలుమార్లు అర్జీలు.. అయినా పరిష్కారం కాలేదని ఆవేదన
- స్థలాల్లో రాళ్లు వేసి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపణ
- కలెక్టర్ ఆదేశాలతో స్థలాలను పరిశీలించిన వీఆర్వో, సర్వేయర్.
- వీఆర్వోకు రాళ్లు తొలగించాలని ఆదేశాలు జారీ చేసినా లెక్కచేయని అక్రమదారులు
- వారం రోజులు గడిచినా బండలు తొలగించని వైనం.
- అధికారులు అంటే లెక్క లేదా...? చట్టాలు ఏమైనా వీరికి చుట్టాల..





**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం:** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్ (పాత వార్డు), ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 51-2 (రీ సర్వే నం.146-2), 64-2 (రీ సర్వే నం.147-2)లో స్థలాలు పొందిన 374 మంది స్థల బాధితులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ అర్జీ సమర్పించారు. 2017-18, 2018-19 సంవత్సరాల్లో పిఎంఏవై/బిఎల్‌సీ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి మంజూరు లభించిన ప్పటికీ, ఇప్పటివరకు రహదారులు, రవాణా సౌకర్యాలు తదితర మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని స్థల భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం ఆర్‌డీఓ, తహశీల్దార్, జాయింట్ కలెక్టర్ తదితర అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా సంబంధిత కేసుల్లో ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు.కొంతమంది భాదితులు తమ సొంత ఖర్చులతో స్థలాల్లోని రాళ్లను తొలగించుకుని ఇళ్ల నిర్మాణ పనులను వివిధ దశల్లో చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు ప్లాట్ల ఉత్తర దిశలో రాళ్లు పాతడం, స్థలాలను ఆక్రమించడం, గేట్లు ఏర్పాటు చేయడం వంటి సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ఐ స్పందించడంతో పాటు సంబంధిత వీఆర్వో గోవింద్ నాయక్ ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు లబ్ధిదారులు తెలిపారు. సర్వే నంబర్లు 51-2, 64-2లో 374 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే కొందరు వ్యక్తులు స్థలంలో బండలు పాతి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దీంతో వీఆర్వో గోవింద్ నాయక్, సర్వేయర్ అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించినట్లు తెలిపారు. పేదలకు కేటాయించిన స్థలాల్లో రాళ్లు వేసుకున్న వాటిని తొలగించాలని వీఆర్వో హెచ్చరించినప్పటికీ, వారం రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంకట ప్రసాద్ ఆరోపించారు. విజయనగర్ కాలనీ వైపు నుంచి తమ ప్లాట్లకు రహదారి ఏర్పాటు చేస్తే 374 మంది లబ్ధిదారులతో పాటు సమీపంలోని ఇతర కేటాయింపు ప్రాంతాల ప్రజలకు కూడా రాకపోకలు సులభతరం అవుతాయని అంతే కాకుండా రెవిన్యూ, పోలీస్ వారికి కేటాయించిన స్థలకు కుడ ఈ రహదారి చాలా సులభంగా శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అని వారు పేర్కొన్నారు. ఈ మేరకు గతంలో నగరపాలక సంస్థ కమిషనర్, అనంతపురం రూరల్ తహశీల్దార్‌లకు పలుమార్లు అర్జీలు సమర్పించిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. స్థలాలను అధికారులతో సమగ్రంగా సర్వే చేయించి ప్రతి భాధితుడికి వారి ప్లాట్‌ను స్పష్టంగా చూపించాలని, పిఎంఏవై/బిఎల్‌సీ కింద ఇళ్ల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని, రహదారులు, రవాణా సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని మాజీ కౌన్సిలర్ వెంకట ప్రసాద్ 374 మంది బాధితులు జిల్లా సబ్ కలెక్టర్‌ను కోరారు.

# వివో షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి – సూర్య వాస్తవం :** కదిరి పట్టణంలోని ఎస్బిఐ ఎడిబి బ్యాంక్ పక్కన ఉన్న లలిత ఎలక్ట్రానిక్స్ యజమానులు శ్రీనివాసులు, ఉదయ్, బద్రీ లు నూతనంగా ఏర్పాటు చేసిన వివో మొబైల్ షోరూమ్‌ను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే నూతన షోరూమ్ వద్దకు రాగానే నిర్వాహకులు పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వివో నూతన షోరూం ప్రారంభోత్సవం సంద ర్భంగా నిర్వాహకులకు స్నేహితులు బంధువులు కస్టమర్లు శుభాకాంక్షలు తెలిపారు.

# టీచర్ రామాంజనేయులుపై సస్పెన్స్ వేటు

### - కిరాచక గురువుకు సస్పెన్షన్ వేటు తక్కువే



**పామిడి – సూర్య వాస్తవం:** పామిడి మండలంలోని అప్పాజీపేట గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులుపై సస్పెన్స్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అయుబ్ ఖాన్ సోమవారం ఒక ఎండార్స్మెంట్ ద్వారా తెలిపారు.మండల ప్రజా పరిషత్ అప్పాజీపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వై. రామాంజనేయలు ఈనెల 3వ తేదీన ఆ పాఠశాలలో వంటమనిషిగా పనిచేస్తున్న బి.లక్ష్మి అను మహిళాపై అఘాయిత్యానికి పాల్పడినాడని ఆమె కలెక్టర్ కార్యాలయంలో మహిళ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీ రూపంలో ఫిర్యాదు చేయడమైనది.ఆమె బాధను కలెక్టర్ కు విన్నవించగా. ఆయన పూర్తిగా విచారణచేసి సస్పెండ్ చేసినట్లు జిల్లావిద్యాశాఖ అధికారి అయుబ్ ఖాన్ తెలిపారు. సృష్టిలో దైవం కన్నా ముందు స్థానంలో తల్లితండ్రి తరువాత గురువు ఆరాధ్య దైవముగా విద్యార్థుల జీవిత భవిష్యత్తును తీర్చిదిద్దే ఆదర్శ మూర్తిలాంటి మహోన్నతమైన స్థానంలో ఉండి తన విలువలను గ్రహించకుండా కామాంధు కారుడై విధులకు న్యాయం చేకూర్చకుండా కంటి కావరంతో ప్రవర్తించినందున తగిన శిక్ష గుణపాఠం జరిగిందని ఆపాఠశాలలోని వంటపని చేసేవారు, విద్యార్థులు జిల్లాకలెక్టర్ కు, విద్యాశాఖ అధికారికి ధన్యవాదాలు తెలుపుచున్నారు.

# బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి...!

### - పీజీఆర్ఎస్‌లో 92 అర్జీల స్వీకరణ జిల్లా ఎస్పీ పి. జగదీష్



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు.స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి మొత్తం 92 పిటిషన్లను ఆయన స్వీకరించారు. కుటుంబ తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక మోసాలు, శాంతిభద్రతలకు సంబంధించిన పలు సమస్యలను బాధితులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లను (ఎస్‌హెచ్ఓలు) ఆదేశించారు. బాధితులకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, అదనపు ఎస్పీ ఎం. నాగభూషణం, మహిళా డీఎస్పీతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య దశ నుండే ప్రాథమిక విద్యాభ్యాసాన్ని బలపరచాలి..

**- "సూపర్వైజర్ అంకమ్మ"**



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ చిన్నారులకు బాల్య దశ నుండే ప్రాథమిక అభ్యాసాన్ని బలపరిచేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అంకమ్మ సూచించారు. అందు నిమిత్తం సోమవారం రెండో విడత "జ్ఞాన జ్యోతి"అను కార్యక్రమం పై మండల కేంద్రంలో రెండో విడత శిక్షణ-అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో చేరిన చిన్నారులకు ప్రాథమిక విద్యతోపాటు-ఆరోగ్య విషయాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలని అంశాలపై శిక్షణ ఇచ్చారు. 5 ఏళ్లలోపు చిన్నారుల్లో సృజనాత్మకత విద్యాభివృద్ధి,చిన్నారుల ప్రవర్తన శైలి వంటి వాటిని అభివృద్ధికి కృషి చేస్తూ,జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతానికి అందరూపనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన జ్యోతి ట్రైనీ లు వినయ్ కుమార్,వెంకటేశ్వర్లు, దిలీప్,సూపర్వైజర్ అంకమ్మ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యం..సైబర్ నేరాలు, మహిళలు--చిన్నారుల రక్షణపై అవగాహన

**- చట్టాలపై అవగాహనతోనే నేరాల నివారణ -- పెనగలూరు జెడ్పీ హైస్కూల్లో పోలీసుల అవగాహన కార్యక్రమం-సైబర్ నేరాలు,రోడ్డు భద్రత,మహిళలు.చిన్నారుల రక్షణపై అవగాహన-పోకసో చట్టం,బాల్యవివాహాలు,చైన్ స్నాచింగ్‌పై విద్యార్థులకు వివరణ.- గంజాయి దుష్ప్రభావాలు,శక్తి యాప్,పీఎం రహట్ పథకంపై అవగాహన.- అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన టోల్‌ఫ్రీ నంబర్లపై సమాచారం**



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్.ఆదేశాల మేరకు పెనగలూరు ఎస్ఐ ఆధ్వర్యంలో ఈరోజు పెనగలూరు పట్టణంలోని జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రతా నియమాలు,మహిళలు చిన్నారులపై నేరాల నివారణ వంటి అంశాలపై వివరించారు. పోకసో చట్టం,బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు,చైన్ స్నాచింగ్‌ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అలాగే మహిళల రక్షణ కోసం శక్తి యాప్,ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే పీఎం రహట్ పథకం,వివిధ టోల్‌ఫ్రీ నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు,బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యలకు దూరంగా ఉండాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## తడలో విజృంభించిన కాంగ్రెస్ శ్రేణులు

**ఘనంగా కాంగ్రెస్ సూళ్లూరుపేట ఇన్‌ఛార్జ్ డి.కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు**

**- తడ మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**- పార్టీ బలోపేతానికి డైనమిక్ లీడర్‌గా కృషి చేస్తున్నారని కొనియాడిన నేతలు**

**- తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురువం బాబు ఆదేశాలతో నిర్వహణ**

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురువం బాబు ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డి.కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం తడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానం--కేక్ కట్ చేసిన నాయకులు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా డి.కిరణ్ కుమార్ ను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్‌గా కిరణ్ కుమార్ సూళ్లూరుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని ప్రశంసించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ దేవదానం,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ దాసరి రత్నం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కన్నంబాకం హరికృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్వేత, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆవుల రమణ పాల్గొన్నారు. అలాగే తడ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షులు మహేంద్ర, సూళ్లూరుపేట టౌన్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రవీణ్ తో పాటు పలువురు మం డల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# మహిళల భద్రతకు మరో ముందడుగు

**-తిరుపతిలో అధునాతన మహిళా పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం**
**- ప్రారంభించిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత**
**- మహిళల భద్రత, రక్షణకు ఎన్డీయే ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యత**
**- రు2.70 కోట్ల వ్యయంతో 8,480 చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన మహిళా పోలీస్ స్టేషన్**
**- బాధిత మహిళల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రం, చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్**
**- చిన్నారులతో వచ్చే మహిళలకు ప్రత్యేక వసతులు**
**- వారానికి రెండు రోజుల పాటు సైకియాట్రిస్ట్ సేవలు**
**- మహిళా పోలీస్ సిబ్బందికి ఆధునిక విధి నిర్వహణ వసతులు**
**- తిరుపతి జిల్లాలో మహిళలపై నేరాలు 94 నుంచి 58కి తగ్గుదల**
**- కుటుంబ సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత**




**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** మహిళల భద్రత,రక్షణకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన అధునాతన మహిళా పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించిన అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,ఐపీఎస అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్. పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మహిళల భద్రత,రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా బాధితులకు తక్షణ పోలీస్ సేవలు,న్యాయం అందించడంతో పాటు వారికి ధైర్యం,భరోసా కల్పించేలా మహిళా పోలీస్ స్టేషన్లను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు ఎటువంటి భయం,సంకోచం లేకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చని, వారి సమస్యలను సున్నితంగా స్వీకరించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో కౌన్సెలింగ్ ద్వారా కుటుంబ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. సుమారు రూ2.70 కోట్ల వ్యయంతో 8,480 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ మోడల్ మహిళా పోలీస్ స్టేషన్‌ను నిర్మించారు. మహిళా బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించడంతో పాటు పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. కౌన్సెలింగ్ కేంద్రం. కుటుంబ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి,కుటుంబ,దాంపత్య మరియు సామాజిక సమస్యలను వీలైనంత వరకు కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి వారానికి రెండు రోజుల పాటు సైకియాట్రిస్ట్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. మహిళా పోలీస్ స్టేషన్ కేవలం ఫిర్యాదులు స్వీకరించడం, కేసులు నమోదు చేయడం మాత్రమే కాకుండా కుటుంబాల్లో శాంతి,సామరస్యాన్ని నెలకొల్పేందుకు కూడా దోహద పడేలా పనిచేయాలనే లక్ష్యంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేశారు.

ఫిర్యాదుల కోసం మహిళలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో పాటు వచ్చే చిన్నారుల కోసం ప్రత్యేకంగా చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలతో వచ్చే మహిళలకు కూడా అవసరమైన ప్రత్యేక వసతులను కల్పించారు. అదేవిధంగా కుటుంబ సంబంధాలు,పెద్దలను గౌరవించడం, చిన్నారుల పెంపకం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే సమాచార బోర్డులను ఏర్పాటు చేశారు మహిళలపై జరిగే సైబర్ నేరాలు,ఆన్‌లైన్ వేధింపులు ఇతర డిజిటల్ నేరాలపై వేగంగా స్పందించేందుకు 24/7 సైబర్ సహాయ కేంద్రంను అందుబాటులోకి తీసుకువచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మహిళలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే దీని ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.

**"తిరుపతి జిల్లాలో మహిళలపై నేరాల తగ్గుదల."**

తిరుపతి జిల్లాలో మహిళలపై నమోదవుతున్న నేరాల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 94 నుంచి 58కి తగ్గడం గమనార్హమని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న నిరంతర చర్యలు,అవగాహన కార్యక్రమాలు,పటిష్టమైన పోలీసింగ్ దీనికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం భద్రతా భరోసా కల్పించేలా విజిబుల్, ఇన్విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖలో మౌలిక వసతుల అభివృద్ధి,సిబ్బంది సంక్షేమం,ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. రాష్ట్రంలోని పాత జిల్లాల్లో మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని,కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కూడా సొంత భవనాలతో మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని హోం శాఖ మంత్రి తెలిపారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్,భక్తుల రద్దీ మరియు పోలీస్ శాఖపై పెరుగుతున్న పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని తిరుపతికి పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉందని హోం శాఖ మంత్రి తెలిపారు. దీనివల్ల పోలీస్ సిబ్బందిపై పని ఒత్తిడిని తగ్గించడంతో పాటు శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళల భద్రతే లక్ష్యం.. రక్షణే మన బాధ్యత" అనే సంకల్పంతో మహిళలకు మరింత భద్రత,గౌరవం మరియు తక్షణ పోలీస్ సహాయం అందించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,ఐపీఎస్. తెలిపారు. మహిళలు తమ సమస్యలను ఎటువంటి భయం లేదా సంకోచం లేకుండా పోలీసులను ఆశ్రయించి,అందుబాటులో ఉన్న పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసన సభ్యులు అరణి శ్రీనివాసులు, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, సత్యవేడు శాసన సభ్యులు ఆదిమూలం, శ్రీకాళహస్తి శాసన సభ్యులు,బొజ్జల సుధీర్ రెడ్డి, సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీ, కోడూరు శాసన సభ్యులు ఆరవ శ్రీధర్. అదనపు ఎస్పీలు శ్రీనివాసులు (పరిపాలన) రవిమనోహరచారి (శాంతి భద్రతలు) ఐ రామకృష్ణ (తిరుమల), శ్రీనివాస రావు శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్) వారు పాల్గొన్నారు.







# మానవత్వానికి నిలువుటద్దం--786 రఫీ సేవా సంస్థ

**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేట సమాజంలో కష్టం ఉన్న చోట నేనున్నానంటూ ముందుకొచ్చి, బాధితులకు కొండంత అభయాన్ని ఇచ్చే అరుదైన వ్యక్తుల్లో 786 రఫీ ఒకరు. కేవలం సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా,పేదరికం కారణంగా ఏ ఒక్కరి చదువు, క్రీడా లలో భవిష్యత్తు లో ఏ ఒక్కరికి ఆగిపోకూడదనే ఉద్దేశంతో "786 సేవా సంస్థ"ద్వారా నిరంతరం శ్రమిస్తున్నారు. "క్రీడాకారులకు కొండంత అండ"ఇటీవల నాయుడుపేట బిరదవాడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన 20 మంది విద్యార్థినులకు 786 సేవా సంఘం ద్వారా రఫీ గారు ప్రత్యేకంగా స్పోర్ట్స్ టీ-షర్టులు, షాట్లు, క్యాప్స్ మరియు షూస్ పంపిణీ చేశారు. క్రీడల్లో విద్యార్థినులు మరింత రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. "సేవా కార్యక్రమాల విస్తృతి":-పండుగల్లో చేయూత: ప్రతి పండుగ సందర్భంలోనూ పేదలకు,నిరుపేద కుటుంబాలకు కొత్త దుస్తులు పంపిణీ చేస్తూ పండుగ



వెలుగులను పంచుతారు.

"?విద్యార్థులకు నిరంతర సహాయం"

స్కూల్ కి అవసరమైన పుస్తకాలు,బ్యాగులు,క్రీడా పరికరాలు ఉచితంగా అందజేస్తూ పేద విద్యార్థుల చదువుకి తోడ్పడుతున్నారు.

అలాగే అనాథ ఆశ్రమాలకు,వృద్ధాశ్రమాలకు అవసరమైన నిత్యవసరాలు సమకూరుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు."ఆపద్బాంధవుడిగా" ఎవరికి ఏ కష్టం వచ్చినా,ఏ ఆపద సంభవించినా "నేనున్నాను"అంటూ మానవత్వంతో సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటారు.

?స్వార్థం నిండిన ఈ రోజుల్లో రఫీ గారు చేస్తున్న ఈ నిరంతర సామాజిక సేవ ఎందరికో ఆదర్శనీయం. నిలవాలని ఈ కార్యక్రమంలో పాఠశాల పీ.ఈ.టీ.లు మరియు 786 సేవా సంఘం సభ్యులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

# రజనీకాంత్ ఆత్మకథ ముస్తాబు



సూపర్‌స్టార్ రజనీకాంత్ తన జీవిత ప్రయాణాన్ని ఆత్మకథ రూపంలో తీసుకురానున్నారు. తన ప్రస్థానాన్ని అక్షరబద్ధం చేస్తున్నట్టు రజనీకాంత్ కుమార్తె, దర్శకురాలు సౌందర్య అధికారికంగా వెల్లడించారు. బెంగళూరులో ఒక సాదాసీదా బస్ కండక్టర్ స్థాయి నుంచి భారతీయ సినీ ఇండస్ట్రీలోనే అత్యంత ప్రభావవంతమైన గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ఆయన సుదీర్ఘ ప్రస్థానం ఈ పుస్తకంలో ఆవిష్కృతం కానుంది. గత కొన్ని రోజులుగా రజనీకాంత్ తన బయోగ్రఫీ రాస్తున్నారనే వార్తలు వస్తున్నాయి.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సౌందర్య దీనిపై పూర్తి స్పష్టతనిచ్చారు. "నాన్న స్వయంగా తన జీవితంలోని ప్రతి ముఖ్యమైన ఘట్టాన్ని, ఒడిదొడుకులను అక్షరబద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక పుస్తక నిర్మాణ ప్రక్రియలో నేను కూడా అత్యంత సమీపంగా ఉంటూ భాగస్వామినయ్యాను. ఈ పుస్తకం ఎప్పుడు మార్కెట్లోకి వస్తుందా అని నేను కూడా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నా. ఈ ఆత్మకథ కేవలం ఒక నటుడి సినీ ప్రయాణం మాత్రమే కాదు.ఆధ్యాత్మిక చింతన, జీవిత పాఠాల సమాహారం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన 'ఒక యోగి ఆత్మకథ' పుస్తకం పాఠకుల్లో ఎలాంటి వైబ్రేషన్స్ తెస్తుందో, నా తండ్రి ఆత్మకథ కూడా చదువరుల్లో అలాంటి అద్భుతమైన ప్రేరణను నింపుతుంది. పదే పదే చదువుకునే ఒక అరుదైన పుస్తకంలా నిలిచిపోతుంది. ఐదు దశాబ్దాలకు పైగా సాగిన రజనీకాంత్ ప్రస్థానంలో అభిమానులకు, ప్రపంచానికి తెలియని ఎన్నో ఆసక్తికరమైన నిజాలు, తెరవెనుక కష్టాలు, భావోద్వేగభరిత సన్నివేశాలను ఈ పుస్తకంలో పొందుపరుస్తున్నారు.ప్రతి పాత్ర కోసం ఆయన పడ్డ శ్రమ, చూపిన క్రమశిక్షణ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పుస్తకం విడుదలయ్యాక ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సెన్సేషన్ సృష్టించడం ఖాయమని సౌందర్య జోస్యం చెప్పారు. అయితే, ఈ ఆత్మకథ వార్త బయటకు వచ్చినప్పటి నుంచి కోలీవుడ్‌తోపాటు భారతీయ సినీ వర్గాల్లో రజనీకాంత్ బయోపిక్‌పై సరికొత్త చర్చ మొదలైంది. భవిష్యత్తులో ఈ పుస్తకం ఆధారంగా ఒక భారీ ఫీచర్ ఫిల్మ్ లేదా బయోపిక్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ఒకవేళ తన తండ్రి జీవితాన్ని వెండితెరపై దర్శకురాలిగా ఆవిష్కరించే అవకాశం వస్తే, అది తన కెరీర్లోనే అత్యంత ప్రతిష్టాత్మక, ప్రత్యేకమైన చిత్రంగా నిలుస్తుందని సౌందర్య ఆశాభావం వ్యక్తం చేశారు. రజనీకాంత్ ప్రస్తుతం తన తదుపరి భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్2' షూటింగ్‌తోపాటు మరికొన్ని చిత్రాల చర్చల్లో బిజీగా గడుపుతున్నారు.




# ఆనందంతో కళ్లు చెమర్చాయి

రవితేజ నటించిన తాజా సినిమా 'ఇరుముడి' ఆగస్టు 21న విడుదలై, ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ సోమవారం బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవితేజ మాట్లాడుతూ.. "మా అమ్మాయి మోక్ష కూడా ఈ సినిమా చూస్తూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆడియన్స్ రియాక్షన్స్ చూస్తుంటే నా కళ్లు చెమర్చాయి. నాది రాతి గుండె. అలాంటిది ఈ సినిమా చూసి ఏడ్చేశాను. కరోనా టైమ్‌లో ఓటీటీలో తమిళ్, మలయాళ సినిమాలు చూసి, ఇలాంటి సినిమాలు మనకు రావేంటి అనుకున్నాం.అలాంటి అనుభూతి కలుగజేసిన రూటెడ్ సినిమా 'ఇరుముడి" అన్నారు. కథానాయకి ప్రియా భవాని శంకర్ మాట్లాడుతూ.. "డైరెక్టర్ శివ నిర్వాణ ఒక క్లాసిక్ సినిమా తీశారు. ఈ సినిమా ఒక మెమరబుల్ మూవీగా మిగిలిపోతుంది" అని తెలిపింది. 'ఈ సినిమాకు వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ విన్న తర్వాత, చూసిన తర్వాత ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు. మాటలకు అందని రియాక్షన్ ఇది' అని డైరెక్టర్ శివ నిర్వాణ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాతలు రవిశంకర్, నవీన్ ఎర్నేని, నటీనటులు సాయికుమార్, స్వసిక, బేబీ నక్షత్ర, డీవోపీ విష్ణు శర్మ, గీత రచయిత అనంత శ్రీరామ్, టీం అందరూ పాల్గొన్నారు.






# పట్టుబిగించిన భారత్

**కొలంబో, ఆగస్టు 24:** శ్రీలంకతో రెండో టెస్టులో భారత్ అధిపత్యం కొనసాగుతోంది. రెండోరోజు సైతం బ్యాటింగ్ లోనూ, బౌలింగ్ లోనూ అదరగొట్టింది. రెండో రోజు ఆటకు వరుణుడు పలుమార్లు అడ్డుపడడంతో పూర్తి ఆట సాధ్యపడలేదు. అయితే రెండో రోజు ఆటలో జురెల్ సెంచరీ హైలైట్‌గా నిలిచింది. 300/5 ఓవ్నట్ స్కోర్తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓవ్నట్ బ్యాటర్ సారాన్ష్ జైన్(6) రెండు పరుగులు మాత్రమే చేసి అసితా ఫెర్నాండో బౌలింగ్లో క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేరాడు.దాంతో తొలి రోజు ఆటలో రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగిన రిషభ్ పంత్ మళ్లీ బ్యాటింగ్కు దిగాడు.జురెల్తో కలిసి ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. తనదైన శైలిలో చెలరేగిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా పంత్ భారీ షాట్లతో లంకబౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో పంత్ 81 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా.. ధ్రువ్ జురెల్ 97 బంతుల్లో అర్ధశతకం సాధించాడు.రెండో సెషన్లో పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు.అయితే అతన్ని కుశార నువాంత క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఏడో వికెట్కు నమోదైన 112 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి మానవ్ సుతార్ రాగా.. ధ్రువ్ జురెల్ తన జోరును కొనసాగించాడు. ఆచితూచిన ఆడిన మానవ్ సుతార్(18)ను ప్రబాత్ జయసూర్య కీపర్ క్యాచ్గా పెవిలియన్ చేర్చగా.. సిరాజ్తో కలిసి ధ్రువ్ జురెల్ రెండో సెషన్ను ముగించాడు. వర్షం కారణంగా కాస్త ముందుగానే ఈ సెషన్ ముగిసింది.ఆఖరి సెషన్లో దూకుడుగా ఆడిన ధ్రువ్ జురెల్ 171 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు.ఆ వెంటనే భారీ సిక్సర్తో ధ్రువ్ జురెల్ తన జోరు కనబర్చగా.. సిరాజ్(3) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. దూకుడుగా ఆడిన ధ్రువ్ జురెల్ వేగంగా పరుగులు రాబట్టి జట్టు స్కోర్ను 500 ధాటించాడు. ఆ వెంటనే భారత్ తమ ఇన్నింగ్స్‌ను డిక్లెర్డ్ చేసింది. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో (4/106) నాలుగు వికెట్లు తీయగా..ప్రభాత్ జయసూర్య కేశర నువాంత్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. లాహిరు కుమారాకు ఒక వికెట్ దక్కింది.శ్రీలంక బ్యాటింగ్‌కు దిగగా 3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 8 పరుగులు చేసింది. లాహిరు ఉడారా(1) ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. ప్రభాత్ జయసూర్య(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. వర్షం కారణంగా రెండో రోజు 56 ఓవర్ల ఆట సాధ్యమైంది.







### స్కోరు బోర్డు

భారత్ తొలి ఇన్నింగ్స్: 503/9 డిక్లేర్డ్ (పడిక్కల్ 117, జురెల్ 115 , పంత్ 63 , గిల్ 50, జడేజా 43 ; అసితా ఫెర్నాండో 4/106)

శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 8/2 (కమిల్ మిశ్రా 5 బ్యాటింగ్ ; ప్రసిద్ధ కృష్ణ 1/1, మానవ్ సుతార్ 1/6 )




# ముగిసిన భారత్ పోరాటం

అమస్టెల్వీన్ : పురుషుల హాకీ ప్రపంచ కప్‌లోనూ భారత్ కు నిరాశే మిగిలింది. మహిళల జట్టు తరహాలోనే భారత పురుషుల హాకీ జట్టు సెమీఫైనల్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. సెమీస్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లో అర్జెంటీనా చేతిలో 5–3 తేడాతో భారత్ ఓడిపోయింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్లో మొదటి క్వార్టర్లో మూడు గోల్స్ నమోదయ్యాయి. అర్జెంటీనా రెండు గోల్స్ ఆధిక్యంలోకి దూసుకెళ్లగా, భారత్ ఒక గోల్ చేసి ఆధిక్యాన్ని తగ్గించింది. కేవలం 39 సెకన్లలోనే అర్జెంటీనా ఆటగాడు జోక్విన్ టోస్కాని తొలి గోల్ చేయగా, కొన్ని నిమిషాల తర్వాత నికోలస్ డి లా టోర్రే మరో గోల్ కొట్టి ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. అయితే భారత్ తరఫున సుఖ్జీత్ సింగ్ భారత్ తరఫున తొలి గోల్ చేసి ఆధిక్యాన్ని 2–1కి తగ్గించాడు.మూడో క్వార్టర్లో టోమాస్ డోమెన్ అర్జెంటీనా తరఫున మరో రెండు గోల్స్ సాధించి జట్టు ఆధిక్యాన్ని 4–1కి పెంచాడు. చివరి క్వార్టర్లో టాస్కానీ మరో గోల్ కొట్టడంతో ఆ జట్టు గోల్స్ సంఖ్య ఐదుకు పెరిగింది.

ఆఖర్లో సుఖ్జీజ్ మరో గోల్తో మెరవడంతో ఆధిక్యం 5–2కు తగ్గింది. మరో నిమిషంలో ఆట ముగుస్తుందనగా భారత్కు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. దీనిని సద్వినియోగం చేసుకుంటూ సుఖ్జీత్ సింగ్ గోల్గా మలిచినప్పటికీ అప్పటికే మ్యాచ్ చేజారింది.అటు ప్రపంచకప్ టోర్నీలో టీమిండియా మహిళల జట్టు కూడా సెమీఫైనల్కు చేరలేకపోయింది.

# సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ 21 పిటిషన్లకు సత్వర పరిష్కారం

- పిటిషన్లపై విచారణ.. అర్జీదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు
- అధికారుల స్థాయిలో జరిగిన లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఆదేశాలు
- జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా గుర్తించిన పిటిషన్లపై జిల్లా స్థాయిలో విచారణ చేపట్టి పరిష్కారం చూపుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు.సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా జిల్లాకు పంపిన పిటిషన్లపై జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ సంబంధిత అధికారులు, అర్జీదారులతో స్వయంగా విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 21 పిటిషన్లను విచారించి పరిష్కార మార్గాన్ని చూపారు. సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా పరిశీలన అనంతరం జిల్లాకు సంబంధించిన పిటిషన్లలో అధికారులు, సంబంధిత శాఖల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలించారు. ప్రతి పిటిషన్‌కు సంబంధించిన అధికారులను, అర్జీదారులను వ్యక్తిగతంగా పిలిపించి సమస్యను పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. అధికారుల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు గుర్తించిన సందర్భంలో వాటిని తక్షణమే సరిదిద్ది, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిబంధనల ప్రకారం అధికారులు తీసుకున్న నిర్ణయం సరైనదిగా ఉన్న సందర్భంలో, సంబంధిత చట్టాలు, నిబంధనలను అర్జీదారులకు స్పష్టంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో పరిశీలించి, నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని శివ నారాయణ శర్మ సూచించారు. అర్జీదారులకు ప్రభుత్వ నిర్ణయాలు, నిబంధనలపై స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా పారదర్శకతను పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కేఆర్ఆర్సి ఎస్డిసి మరియు జిల్లా పీజీఆర్ఎస్ నోడల్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పిజిఆర్ఎస్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మంగారి మఠంలో 'దేగ' చిత్రం ప్రారంభం



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :**మనిష్ గౌర్ హాలీవుడ్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న 'దేగ' చిత్రం సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సన్నిధి (బ్రహ్మంగారి మఠం)లో ఘనంగా ప్రారంభమైంది.ఈ చిత్రంలో మోస్ట్ డేంజరస్ పాత్రలో చిన్ని, విలన్‌గా జె ఎన్ ఆర్ హీరోయిన్ తండ్రి పాత్రలో దస్తగిరి (సిద్ధయ్యగారి మఠం), పోలీస్ ఆఫీసర్‌గా రోజా రాణి తదితరులు నటిస్తున్నారు. చిత్రానికి కెమెరా: ప్రకాష్ కర్నె, సంగీతం: అనిల్ కుమార్. నిర్మాతలుగా చందా లక్ష్మీనారాయణ, కింది బావి వెంకటేష్, మనుచరణ్ వ్యవహరిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను టి. రాము నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవంలో బ్రహ్మంగారి మఠానికి చెందిన అంబిశెట్టి వెంకటసుబ్బయ్య విలేఖరి ఉన్నారు.చిత్రం తదుపరి షెడ్యూల్‌ను ఢిల్లీలో మూడు రోజుల పాటు చిత్రీకరించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.

# నేడు హజరత్ జమానుల్లా బాబా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం

**--నేడు గంధం:రేపు ఉరుసు: వెల్లుండి: తహలీల్ ఫాతేహా**





**రాయచోటి-సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రమైన రాయచోటి పట్టణములోని పాత రాయచోటి ఈద్గా వెనుక వైపు వెలసి ఉన్న అతి పురాతనమైన దర్గా హజరత్ జమాలుల్లా బాబా ఉరుసు మహోత్సవాలు ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం ఆగస్టు నెల 25వ మంగళవారం నుండి జరగనున్నాయి. 25వ తేదీ మంగళవారం గంధం. ఊరేగింపుతో ఉరుసు మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అదే విధంగా ఈ నెల 26వ తేదీ బుధవారం మధ్యాహ్నం దర్గా ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం ఉంటుంది.అదే రోజు సాయంత్రం ఉరుసు ఉత్సవం జరగనుంది. 27వ తేదీ శనివారం తహలీల్ ఫాతేహా కార్యక్రమంతో ఉరుసు ఉత్సవాలు ముగిస్తాయని నిర్వాహకులు చెప్పారు.ఉరుసు ఉత్సవాలకు హిందూ, మహమ్మదీయ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహణ



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:**అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైదుకూరు స్పెషల్ జ్యుడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ పి. శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అంకితభావంతో తరగతి గదిలోని పాఠాలను ప్రయో గశాలల యందు నిర్ధారించుకొని తరగతి పాఠ్యాం శాలపై పూర్తి అవగాహనతో అభ్యసించాలని, కమ్యూనికేషన్ స్మార్ట్ స్కిల్స్ పై పట్టు సాధించి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అకడమిక్ ప్రాజెక్ట్స్ ను అందుబాటులో ఉన్న వన రులను వినియోగించుకొని టెక్నాలజీని ఎప్పటికప్పుడు పునఃశ్చరణ చేసుకొని సాంకేతికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు . శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఈ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ స్మార్ట్ హ్యాక తాన్ లాంటి టెక్నికల్ ప్రదర్శనలు యందు పాల్గొని వివిధ ఆవిష్కరణలను విశ్లేషించి తదుపరి నవీకరణకు శోధన చేయాలని సూచించారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు ఎంతోమంది సాఫ్ట్వేర్, బ్యాంకింగ్, ప్రభుత్వ , ప్రైవేటు ,అఖిల భారత సర్వీసులు యందు అత్యున్నత హోదాలో స్థిరపడ్డారని యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులు సాధించారని వివరించారు. ప్రస్తుతం విద్యార్థులకు పారిశ్రామిక అవసరాలను తీర్చే పాఠ్యాంశాలను ప్రవేశపెట్టి ప్రయోగశాలలకు అధిక ప్రాముఖ్యత ఇచ్చిందని, కావున దీనికి అనుగుణంగా మొదటి సంవత్సరం నుండే కోడింగ్ మరియు ప్రోగ్రామింగ్ విభాగాలు యందు ప్రత్యేక శిక్షణ మరియు వనరులు కల్పిస్తున్నామని తెలియజేశారు. మార్కుల కోసం కాకుండా తరగతి అంశాలపై పూర్తిస్థాయిలో విషయ పరిజ్ఞానాన్ని విపులంగా బోధించడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని వివరించారు . కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ తమ కళాశాల శిక్షణ సంస్థలతోఎంఓయూ ఏర్పరచుకుని 100% ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం అపేక్ష లాంటి టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్ మరియు సింపోజియం ద్వారా విద్యార్థుల నైపుణ్యతను మరియు సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సా హాన్ని అందిస్తామని వివరించారు .రెండవ సంవత్సరం నుండి ఉద్యోగ అవకాశాల కోసం కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ ,రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల , కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, మేనేజ్‌మెంట్ ఌ ప్లేస్‌మెంట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐ ఌ డీఎస్ విభాగాధిపతి పి. సుబహాన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్సెస్ ఌ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మిళిత విద్యతోనే పిల్లల సమగ్రాభివృద్ధి

**- జ్ఞానజ్యోతి ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో ఐసీడీఎస్ పీవో ముంతాజ్ బేగం**

**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** అంగన్‌వాడీ కేంద్రాల్లో సమ్మిళిత విద్యను పటిష్టంగా అమలు చేయడం ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి సయ్యద్ ముంతాజ్ బేగం అన్నారు. మండలంలో నిర్వహించిన జ్ఞానజ్యోతి ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ముంతాజ్ బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదులని పేర్కొన్నారు. 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా సమాన అవకాశాలు కల్పించాలన్నారు. పిల్లల శారీరక, మేధో, భాషా, సామాజిక, సాంస్కృతిక వికాసానికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే జెండర్ అంటే ఏమిటి, జెండర్ వివక్షను ఎలా అధిగమించాలి, జెండర్ సమానత్వాన్ని ఎలా పాటించాలనే అంశాలపై అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన కల్పించారు. చిన్నారుల్లో సమానత్వ భావన పెంపొందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకుని పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రత్యూష, డీఆర్‌పీలు బాల గురవయ్య, శ్రీనివాసులు, రాజేంద్ర, నాగిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.



# 26న ఉచిత కంటి వైద్య శిబిరం





**మైలవరం - సూర్య వాస్తవం:** ఈ నెల 26 తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం ఒంటిగంట వరకు మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహి స్తున్నట్లు రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ ప్రసిడెంట్ యమ్.వి.యన్.ప్రభు కార్యదర్శి భేపారి జాకీర్ అహ్మద్ తెలిపారు. రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ ప్రొద్దుటూరు వారి సౌజన్యంతో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరమును మైలవరం మరియు సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరీ కంటి ఆసుపత్రి ప్రొద్దుటూరు, రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు, రోటరీ క్లబ్ జమ్మలమడుగు మరియు

జిల్లా అంధత్వ నివారణ సొసైటీ కడప వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి ఐఓఎల్ పరీక్ష శిబిరం రోటరీ క్లబ్ ప్రసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ,కొవ్వూరు రమేష్ రెడ్డి,సెక్రటరీ సి.రంగేశ్వర రెడ్డి ,శ్రీధర్ శర్మ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కంటి ఆసుపత్రి ట్రస్టు అధ్యక్షుడు రొటేరియన్ ఎంవిఎన్ ప్రభు మరియు కార్యదర్శి రొటేరియన్ బేపారి జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆస్పత్రి ప్రముఖ నేత్ర వైద్యాలయం ఈ శిబిరం నందు కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు అర్హులైన వారిని ఉచితంగా ఐఓఎల్ ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి యందు అమర్చు లెన్స్, మందులు, భోజనము, వసతి మరియు కంటి అద్దములు ఉచితంగా కల్పించ బడుతుందని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని పరిసర ప్రాంతాలు మరియు బలహీన వర్గాలు వారు వినియోగించవలసిందిగా మనవి చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డు రేషన్ కార్డు మూడు జిరాక్స్ కాపీలను వారి ఫోన్ నెంబర్లను తప్పక తీసుకురావాలని కోరారు.కావున రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ జమ్మలమడుగు సభ్యులందరూ ఈ వైద్య శిబిరానికి హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా మనవి చేశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )

# గోదావరి పుష్కరాలు 2027 ఏర్పాటుపై సమీక్ష

**- సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్**




**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** మంగళగిరి ఆఫిక్ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల హెచ్ఓడీలు,ఉన్నతాధికారులతో గోదావరి పుష్కరాలు--2027 ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,8--10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో 525 ఘాట్లలో 1,110 వైద్య శిబిరాలు,950 ఫస్ట్ ఎయిడ్ పోస్టులు, 30 ఫీల్డ్ ఆసుపత్రులు, 523 అంబులెన్సులు, ప్రత్యేక గ్రీన్ కారిడార్లు30 వేల మందికి పైగా వైద్య సిబ్బంది మోహరింపు,కమాండ్ సెంటర్లు,మాస్ క్యాజువాల్టీ ప్రణాళికలు,మాక్ డ్రిల్స్,తాగునీరు--ఆహార భద్రత, అంటువ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. రూ.93.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 490 పనులను ఏప్రిల్ 30, 2027 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సురక్షితమైన, సౌకర్యవంతమైన గోదావరి పుష్కరాలు--2027 నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించారు.

# విద్యార్థి మృతిపై వైసీపీ విద్యార్థి విభాగం ఆగ్రహం...!

**- సెట్టూరు హాస్టల్ ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** సెట్టూరు మండలంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పాడుబడిన గోడ కూలి విద్యార్థి హర్షవర్ధన్ మృతి చెందిన ఘటనపై వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు.విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదకర స్థితిలో ఉన్న ప్రభుత్వ హాస్టళ్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గాయపడిన విద్యార్థి అక్షయ్‌కు మెరుగైన వైద్యం అందించి చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు.మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై సమగ్ర సమీక్ష, ఆడిట్ నిర్వహించి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి సంఘాలపై ఆంక్షలకు సంబంధించిన జీవోను ఉప సంహరించుకోవాలని కూడా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, శెట్టూరు మండల అధ్యక్షుడు నవీన్‌తో పాటు హరీష్, చరణ్, రెడ్డి సాహిద్, రఫీ, శేఖర్, గౌస్, రాఘవ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో విరజిల్లుతున్న గుడ్ల వీరభద్ర స్వామి

**పామిడి -సూర్య వాస్తవం:**మండలంలోని తంబళ్లపల్లి గ్రామం పొలిమేర ప్రాంతంలో పెద్దవడుగూరు సమీపాన వెలసిన వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారు శ్రావణ మాస రెండవ సోమవారాన్ని నమస్కరించుకొని ప్రత్యేక అలంకరణలో విరజిల్లుతున్న (గుడ్ల వీరన్న స్వామి) వారికి శ్రావణమాసం రెండవ సోమవారం వేకుజామున అర్చకులు రవీంద్రయ్య అభిషేకాలు అర్చనలు ఆకు పూజలతో ఆలయకమిటీ, ఇంటిఇలవేల్పు గుడ్లవీరన్న భక్తాదులందరూ కలిసి పూజలు వైభవంగా చేశారు. మధ్యాహ్నం,రాత్రికి అన్నదాన



కార్యక్రమసేవ, ఆధ్యాత్మికతలో భాగంగా ప్రతిరోజు సాయంకాలం భజనల కార్యక్రమలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక శోభచేకూరింది. భక్తాదులు మహిమాత్మకత స్వామిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వీరభద్రస్వామి ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి భక్తాదులు అందరూ పాల్గొన్నారు.

# శిథిల స్థితిలో ఉన్న భవనంపై 60 అడుగుల సెల్ టవర్..

**- గ్రీన్ కాలనీల్లో రేడియేషన్ ముప్పుపై ఆందోళన**



**హైదరాబాద్ - సూర్య వాస్తవం :** హైదరాబాద్ మహానగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని సైనికపురి వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం 40 గజాల స్థలంలోనే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం, మురుగు కాలువలు, నాళాలు, చెరువులు, కుంటలు, వంకలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని సెల్ టవర్లు, వాణిజ్య ప్రకటనల హోర్డింగులు, ప్లాస్టిక్ బ్యానర్లు, రహదారులకు అడ్డంగా ఏర్పాటు చేస్తున్న కటౌట్లపై మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు.సైనికపురిలోని సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో సుమారు 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సెల్ టవర్ విషయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. దాదాపు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనంపై సుమారు 60 అడుగుల ఎత్తైన సెల్ టవర్‌ను ఏర్పాటు చేయడంతో భవనం భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. టవర్, దాని పరికరాల బరువు పాత భవనంపై అదనపు భారాన్ని మోపుతోందని, భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో పలుమార్లు జీహెచ్ఎంసీ కాప్రా కార్యాలయానికి ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు.స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ సెల్ టవర్‌కు అవసరమైన అన్ని అనుమతులు లేవు. మొదట ఒకే సర్వీస్ ప్రొవైడర్ కోసం అనుమతి తీసుకుని, అనంతరం మరిన్ని సర్వీస్ ప్రొవైడర్లకు అనుకూలంగా టవర్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు వారు చెబుతున్నారు. మల్టిపుల్ సర్వీస్ ప్రొవైడర్, అంటే ఒకే టవర్‌ను పలువురు టెలికాం సంస్థలు ఉపయోగించే విధానం, అమలు చేసే ముందు సంబంధిత నిబంధనలు, అనుమతులు పాటించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.టవర్‌కు సంబంధించిన రేడియేషన్, అంటే రేడియో తరంగాల రూపంలో వెలువడే విద్యుదయస్కాంత శక్తి, విషయంలోనూ స్థానికుల్లో ఆందోళన నెలకొంది. సెల్ టవర్ల నుంచి వెలువడే రేడియో తరంగాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయన్న భయాలు ప్రజల్లో ఉన్నాయని వారు తెలిపారు. అయితే ఇటువంటి ఆరోగ్య ప్రభావాలకు సంబంధించి శాస్త్రీయంగా నిర్ధారిత ఆధారాల ఆధారంగానే అధికారులు, నిపుణులు నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.పాత, బలహీనమైన భవనాలపై భారీ సెల్ టవర్లు ఏర్పాటు చేయడం మాత్రం ప్రజల భద్రతకు సంబంధించిన అంశమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. భవనం నిర్మాణపరమైన భద్రత, అంటే అదనపు బరువును భరించే సామర్థ్యం, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో అధికారులు తక్షణమే పరిశీలించాలని కోరుతున్నారు.అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన టవర్లపై సమగ్ర విచారణ జరిపి, అవసరమైతే వాటిని తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి నివారించడం ప్రభుత్వ, మున్సిపల్ అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.సైనికపురి వంటి పచ్చని నివాస ప్రాంతాల్లో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పాత భవనాలపై ఏర్పాటు చేసిన భారీ సెల్ టవర్లను సాంకేతికంగా పరిశీలించాలని ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ గౌరవ అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావు, అధ్యక్షుడు డా. ఎం. సురేష్ బాబు, కాలనీ వాసులు మనోహరరావు, డా. ఆశాదేవి, నిషా రాథోడ్, డా. అఖిల మిత్ర, సృజన, డా. సంఘమిత్ర తదితరులు అధికారులను కోరారు."ప్రమాదం జరిగిన తర్వాత బాధ్యత ఎవరిది అనే ప్రశ్న కంటే, ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ముఖ్యం. పాత భవనాలపై ఉన్న భారీ సెల్ టవర్ల భద్రతపై అధికారులు తక్షణమే సమగ్ర తనిఖీ నిర్వహించాలి" అని వారు విజ్ఞప్తి చేశారు.

# జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన వైద్య దంపతులు

- వృద్ధులకు దుప్పట్లు.. స్థానికులకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ
- విద్యార్థుల మధ్య డాక్టర్ నీలిమ ప్రియదర్శిని జన్మదిన వేడుకలు
- ఎన్ఎస్ఆర్ కాలనీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం..
- అవసరమైన వారికి మందుల పంపిణీ



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** నాయుడుపేట పట్టణం లోని నీలిమ ప్రియదర్శిని ఈఎన్టీ ఆసుపత్రి, ట్రినిటీ ఆసుపత్రుల వైద్యురాలు డాక్టర్ నీలిమ ప్రియదర్శిని జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, వృద్ధుల సమక్షంలో ఈ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ నీలిమ ప్రియదర్శిని, డాక్టర్ ఆదవరం అనుదీప్ దంపతులు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ పెట్టెలను పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందజేయడంతో పాటు, ఎన్ ఎస్ఆర్ కాలనీకి చెందిన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి స్థానికులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.

**పాఠశాల అభివృద్ధికి సహకారం**

ఈ సందర్భంగా డాక్టర్ నీలిమ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థుల మధ్య తన జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజానికి తమ వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో విద్యార్థులకు విద్యా సామగ్రి, వృద్ధులకు దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. ఎన్ఎస్ఆర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.డాక్టర్ ఆదవరం అనుదీప్ మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ కాలనీ వాసుల వినతి మేరకు పాఠశాల ఆవరణలో రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు పాఠశాల భవనానికి రంగులు వేయించనున్నట్లు చెప్పారు. ఈ అభివృద్ధి పనులను వారం నుంచి పది రోజుల్లో ప్రారంభించను న్నట్లు వెల్లడించారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తురక మహేంద్ర, లోకసారి శ్రీకాంత్, పారిచర్ల సాయి తేజ, మావుడూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- పర్మిషన్ కోరిన ప్రభోద సేవాసమితి, కె.ఉబిచర్ల గ్రామప్రజలు**

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం కె.ఉబిచేర్ల గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు 4-9-2024 నుండి 6-9-2026వ రకం అనగా ముదురోజులు చివరి రోజు పల్లికి ఊరేగించి(ప్రజాద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ న్నాష్టమీ వేడుకలు జరుగును.ఊరే గింపు కార్యక్రమంలో మైకులు ద్వా రా భక్తి పాటలు,భగవద్గీత శ్లోకాలు చి న్నపిల్లం నృత్యాలు మాత్రమే జ రుగుతాయి.6.9.26వ తేఖిన మ ధ్యనం రెండు గంటం నుండి గ్రామా వీదుల నుండి శ్రీ కృష్ణ పిల్లకి ఉత్సవ ఊరేగింపు జరుపుతాము కావున మా మీద దయ ఉంచి ఈ ఉత్సన ఊరేగింపు మంజురు చేయవలసిన దిగా మిక్కిలి ప్రార్ధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభోద సేవా సమితి,కె ఉబిచర్ల గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన గురుకుల విద్యార్థినులకు క్రీడా సామగ్రి పంపిణీ

**- 20 మంది క్రీడాకారిణులకు ఉచితంగా క్రీడా దుస్తులు, షూస్ అందజేత**

**నాయుడుపేట- సూర్య వాస్తవం:** నాయుడుపేట పట్టణ సమీపంలోని పుదూరు గురుకుల పాఠశాలలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన 20 మంది క్రీడాకారిణులకు సోమవారం 786 సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు క్రీడా టీ-షర్టులు, షార్ట్స్, నీలి రంగు టోపీలు, క్రీడా షూస్‌ను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థినులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించడం ద్వారా 786 సేవా సంఘం తనవంతు ప్రోత్సాహాన్ని అందించింది. 786 రఫీ మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. క్రీడాకారిణులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, నాయుడుపేట ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల శారీరక విద్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 786 సేవా సంఘం ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.